## ఆగని ఏనుగుల దాడులు.. వరిపంటకు అపార నష్టం



రామకుప్పం, మే 8 ప్రభాతవార్త

మండలంలోని రామాపురం తాండా ప్రాంతంలో జంట ఏనుగులు పంట పొలాలపై దాడులు చేస్తూనే ఉన్నాయి. వరిపంటను అత్యధికంగా నాశనం చేస్తున్నాయి. బుధవారం రాత్రి అమ్ము, రాజులకు చెందిన వరి, రాగి పంటను నాశనం చేశాయి. అలాగే అరటి, మామిడి చెట్లను, వ్యవసాయ పరికరాలను ధ్వంసం చేశాయి. చీకటి పడితే ఏనుగులు పంటలపై దాడులకు దిగుతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అప్పులు చేసి పంటసాగు చేపడితే పంట చేతికొచ్చే సమయంలో ఏనుగులు పంటలను ధ్వంసం చేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం చర్యలు తీసుకుని ఏనుగుల దాడుల నిరోధానికి సోలార్ కంచె, కందకాలను నిర్మించాలని అలాగే రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# తిరుపతి - చిత్తూరు

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త





## ఆగి ఉన్న లారీని ఢీకొన్న మరో లారీ



పెళ్లకూరు, మే 8 ప్రభాతవార్త.

నాయుడుపేట రేణిగుంట 71 వ జాతీయ రహదారి కొత్తూరు సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల సమాచారం మేరకు కోడూరు నుండి నెల్లూరు వైపు వెళ్తున్న లారీ కొత్తూరు వద్దకు రాగానే టైర్ పంచర్ కావడంతో రోడ్డు పక్కన నిలిపి వేయడంతో పొంగునూరు నుంచి కలకత్తాకు టమోటో లోడ్ తో వెళుతున్న మరో లారీ ప్రమాదవశాత్తు ఆగి ఉన్న లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో టమోటో లారీ డ్రైవర్ కార్తికేయన్(42)కు రెండు కాళ్లు నుజ్జు నుజ్జుఅయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని నాయుడుపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం శ్రీకాళహస్తిలోని మరోప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చెన్నైకి తరలించారు ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టమోటా రైతు బలవన్మరణం

## అప్పులు పెనుభారం కావడంతో ఆత్మహత్య




చౌడేపల్లి, మే 8 ప్రభాతవార్త

టమోటా సాగు యువరైతు ఉసురు తీసింది... గతంలో చేసిన అప్పుకు ప్రస్తుతం సాగుచేసిన రుణం తోడు కావడం వెరసి మోపుడు అప్పులు పెనుభారం కావడంతో యువరైతు చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్న సంఘటన గురువారం చౌడేపల్లిలో చోటు చేసుకొంది. ఎస్ఐ నాగేశ్వర రావు కథనం మేరకు...మండలంలోని ఎ.కొత్తకోట పంచాయతీ శివపురం అగ్రహారంకు చెందిన లోకేష్(26) వ్యవసాయం చేసుకొంటూ జీవిస్తున్నాడు. తండ్రి కమలాకర్ మహారాష్ట్ర పూణేవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఒక్కగానొక్క కుమారుడైన లోకేష్ చిన్నతనం నుంచి కుటుంబ భారాన్ని మోస్తున్నాడు. ఈక్రమంలో తనకున్న ఎకరా పొలంలో ఇటీవల టమోటా సాగు చేసాడు. గత 10రోజులుగా టమోటాకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర లేకపోవడంతో చేసిన అప్పులు తీర్చేదెలా అంటూ ప్రతిరోజు ఇంట్లో తెలిపేవాడు. టమోటా పంట దిగుబడి ఆశాజనికంగా వున్నప్పటికీ ఇటీవల మరింత ధర తగ్గిపోవడంతో యువరైతు మనస్తాపానికి గురై తన సెల్‌ఫోన్‌లో బుధవారం రాత్రి " ఐయామ్ వెరీ సారీ "అని స్టేటస్‌లో పెట్టి కనిపించకుండా పోయాడు. ఉదయాన్నే కీలేరుకింద తన పొలానికి పక్కనే వున్న చింతచెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. గుర్తించిన స్థానికులు తల్లి హేమావతికి తెలియజేసారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ వివరించారు. కాగా భర్త చనిపోయిన తర్వాత ఉన్న ఒకే ఒక్క బిడ్డను చూసుకొని జీవిస్తున్న తల్లికి లోకేష్ మరణం జీర్ణించుకోలేక పోతోంది.

## పిడుగుపాటుకు గురై మహిళ మృతి

పెద్దపంజాణి, మే 8 ప్రభాతవార్త:

పెద్దపంజాణి మండలం ముత్తుకూరు పంచాయతీ నెర్నిపల్లి గ్రామంలో గురువారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం పడింది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన నాగభూషణం భార్య అర్చన అనే మహిళ పొలం వద్ద ఉండగా అకస్మాత్తుగా అమెపై పిడుగు పడటంతో మృతిచెందింది. దీంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



అర్చన (ఫైల్‌ఫోటో)

పెద్దపంజాణిలో ముదురుతున్న

# రాజకీయ రగడ..

- నిధుల దుర్వినియోగంపై రెండవరోజు వైసిపి సభ్యులచే సమావేశం బహిష్కరణ
- అవినీతి భయంతోనే వాయిదా వేస్తున్నారంటూ దేశంనేతల ఆరోపణ





బహిష్కరిస్తున్నట్లు ఎంపిడిఓకు వినతి పత్రం ఇస్తున్న వైఎస్సార్సీ సభ్యులు, నిరసనచేస్తున్న టిడిపి నేతలు.

పెద్దపంజాణి, మే 8 ప్రభాతవార్త:

పెద్దపంజాణి మండలంలో అధికార తెలుగుదేశం ప్రతిపక్షం వైసిపి నేతలమధ్య రాజకీయ రగడ ముదురుతోంది. 14,15 ఆర్థికసంఘం నిధుల గురించి ప్రతిపక్ష వైసిపి ఎంపిటిసి సభ్యులు ఎంపిడిఓ బాలాజిను నిలదీశారు. ఈ విషయంగా ఆయన తగు సమాదానం ఇవ్వకపోవడంతో పాటు నిధుల వ్యవహారంపై ఎటువంటి సమాచారం ఇవ్వకపోవడంతో గురువారం సైతం ప్రతిపక్ష వైసిపి సభ్యులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించి బయటకు వచ్చేసారు. గత మూడు నెలల క్రితం జరిగిన సమావేశంలోనే ఆర్థికసంఘం వివరాలు తమకు తెలియజేయాలని కోరినా ఎంపిడిఓ తగురీతిలో స్పందించకపోవడంతోపాటు ఎంపిటిసి సభ్యులైన తమకు ఎలాంటి సమాచారం ఇవ్వకనే సమావేశా నిర్వహణ ఎలాచేపడతారని ఎంపిడిఓను ప్రశ్నించారు. దీనిపై ఆయనుంచి ఎటువంటి సానుకూల స్పందన రాకపోవడంతో సమావేశాన్ని తాము బహిష్కరిస్తున్నట్లు ప్రతిపక్ష వైఎస్సార్సీ సభ్యులు సమావేశంనుంచి వాకౌట్‌చేశారు. దీంతో సమావేశం మరలా వాయిదాపడింది. ఇది ఇలాఉండగా వైఎస్సార్సీ హయాంలో జరిగిన అవినీతి అక్రమాలు వెలుగు చూస్తాయనే నెపంతోనే మండల సర్వసభ్య సమావేశాన్ని కొంతమంది వైసిపి నాయకులు వాయిదాలువేసాలా వ్యవహరిస్తున్నారని తెదేపా నేతలు అయిన లింగాపురం సర్పంచ్ రుద్రమూర్తి నాయుడు, ఎంపిటిసి కెలవాతి సుబ్రమణ్యం, టిడిపి నేత వెంకటప్ప తదితరులు మండల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. గత రెండు రోజులుగా సమావేశం వాయిదా వేయడం మంచిదికాదని ఏదైన సమస్యలు ఉంటే సమావేశంలో చర్చించాలేతప్ప ఇలా వాయిదాలు వేయడం మంచిది కాదని పేర్కొన్నారు. వీరప్పల్లి పంచాయతీలో సుద్దగుండ్లపల్లి రెవిన్యూలో జెడ్పీటిసి సభ్యురాలు సుష్మకీర్తికి సర్వే నెంబర్ 159-4లో 2.72 ఎకరాలభూమి అనువంశికమని రికార్డుల్లో ఉందని ఆమెకు ఆభూములు ఎలా వచ్చాయో బయటపెట్టాలని వారు డిమాండ్‌చేశారు. గత వైసిపి ప్రభుత్వంలో అవినీతి రాజ్యమేలిందని అందుకే సమావేశాన్ని వాయిదా వేస్తున్నారని వారు పేర్కొన్నారు. దీంతో మండలంలో రాజకీయవేడి బాగా రగులుకుంటోంది. ఈ పరిణామాలు ముమ్ముందు ఎక్కడికి దారితీస్తాయో వేచిచూడాల్సి ఉంది.

# ఏపిని ఎలక్ట్రానిక్స్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు

**శ్రీసిటీలో ఎల్‌జి భారీ పరిశ్రమకు మంత్రి లోకేష్ భూమిపూజ- పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ : మంత్రి లోకేష్**







శ్రీసిటీ, మే 8 ప్రభాతవార్త

ఉద్యోగాలు, ఆవిష్కరణల ద్వారా ఆంధ్రప్రదేశ్‌ను ఎలక్ట్రానిక్ పవర్ హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. దక్షణ కొరియాకు చెందిన అంతర్జాతీయస్థాయి ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాల తయారీ సంస్థ ఎల్ జి ఎలక్ట్రానిక్స్ శ్రీసిటీ యూనిట్‌కు గురువారం ఉదయం లోకేష్ భూమిపూజ చేశారు. మంత్రికి శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.... మేము ఈరోజు ఎల్ జి యూనిట్ కు మాత్రమే కాదు రాష్ట్ర భవిష్యత్తు కోసం కొత్త పునాదులువేస్తున్నాం. ఇది మన రాష్ట్రంతో పాటు భారతదేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. ..5,000 కోట్లకు పైగా పెట్టుబడితో లిబి ఎలక్ట్రానిక్స్ ఆంధ్రప్రదేశ్‌కు ప్రపంచ స్థాయి తయారీ యూనిట్‌ను తీసు కురావడమే గాక ఎపిని పెట్టుబడుల గమ్యస్థానంగా ప్రపంచ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తోంది. మేడ్ ఇన్ ఆంధ్ర నుండి మేడ్ ఫర్ ది వరల్డ్ వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా ఎల్ జి శ్రీసిటీ యూనిట్ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుపై చంద్రబాబునాయుడు గారి నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. మేము సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడమేగాక స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నాం. శ్రీసిటీలో లిబి ఎలక్ట్రానిక్స్ అత్యాధునిక తయారీ కర్మాగారానికి శంకుస్థాపన కార్యక్రమం సందర్భంగా మీ ముందుకు రావడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాను. లిబి మరియు దాని విక్రేత కంపెనీల నాయకత్వ బృందాలు, భాగస్వాములందరికీ హృదయ పూర్వక స్వాగతం పలుకుతున్నాను. మేము కేవలం కర్మాగారాలను నిర్మించడం లేదు, రాష్ట్ర భవిష్యత్తును నిర్మిస్తున్నాం. లిబి ఫ్యాక్టరీ అధునాతన గృహోపకరణాలైన రిఫ్రిజిరేటర్లు, ఎయిర్ కండిషనర్లు, వాషింగ్ మెషీన్లు స్మార్ట్, ఇంధన సమర్థవంతమైన సాంకేతికతతో ఉత్పత్తులను అందిస్తుంది. ఒక స్మార్ట్ ఫ్యాక్టరీ, ఒక స్మార్ట్ రాష్ట్రం, ఒక స్మార్ట్ దేశం యొక్క సరికొత్త ప్రయాణం ఈరోజు ప్రారంభమవుతుంది. ఇది కేవలం తయారీ గురించి కాదు ఇది జీవన భవిష్యత్తును రూపొందించడం గురించి. ఇది ఉద్యోగాలను సృష్టించడం, మన యువతకు సాధికారత కల్పించడం, జీవితాలను మార్చడం గురించి. ఎల్ జి, దాని అనుబంధ కంపెనీల ద్వారా భవిష్యత్తులో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 10వేల ఉద్యోగాలను సృష్టిస్తుంది.

**పారిశ్రామిక పురోగతికి చుక్కానిలా శ్రీసిటీ..**

శ్రీ సిటీ పారిశ్రామిక పురోగతికి ఒక చుక్కానిలా మారింది. ఇలాంటి ప్రాజెక్టులతో మేము మేము ఎపి భవిష్యత్తును నిర్మిస్తున్నాం, స్మార్ట్ ఉద్యోగాలను సృష్టిస్తున్నాం, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక చరిత్రలో ఒక సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తున్నామని లోకేష్ అన్నారు. శ్రీసిటీ ఎల్ జి ప్లాంట్ ప్రారంభమైతే, దేశానికి అవసరం అయ్యే 70 శాతం ఏసీలు ఇక్కడ నుంచే సరఫరా అవుతాయి. ఎలక్ట్రానిక్స్ తయారీకి ప్రపంచస్థాయి కేంద్రంగా ఎపిని మార్చాలనే మా ఆశయాన్ని ఎల్‌జి సంస్థ ముందుకు తీసుకెళ్తోంది. భూసేకరణ, నిర్మాణం నుండి పూర్తి స్థాయి ఉత్పత్తి వరకు ఈ ప్రాజెక్టు ప్రతి దశలోనూ ప్రభుత్వం తరపున తమ నిరంతర మద్దతు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి, అధునాతన ఆవిష్కరణలకు అవసరమైన వాతావరణాన్ని కల్పించడానికి మేం కట్టుబడి ఉన్నామన్నారు. రాబోయే నాలుగేళ్లలో శ్రీసిటీకి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయం తో డైరెక్ట్ కనెక్టివిటీ కల్పిస్తామని లోకేష్ పేర్కొన్నారు. భారత్ లోని రిపబ్లిక్ కొరియా రాయబారి లీ సియాంగ్ హూ మాట్లాడుతూ... గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో ఆంధ్రప్రదేశ్లో తమ దేశానికి చెందిన కియా కంపెనీ ఏర్పాటైంది, ఇప్పుడు ఎల్జి వస్తోంది. రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకు అన్నివిధాల సహాయ, సహకారాలు అందిస్తున్న చంద్రబాబు గారికి కృతజ్ఞతలు తెలియ చేస్తున్నామని అన్నారు. జిల్లాకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

# బండ వేషంలో భక్తుల వేషాలు







తిరుపతి(రవాణ),మే 8ప్రభాతవార్త:

తాతయ్యగుంట గంగమ్మజాతర ఉత్సవాల్లో గురువారం ఉదయం బండవేషంలో భక్తులు రకరకాల వేషాలతో అమ్మవారిని దర్శించుకున్నారు. గంగమ్మకు ఉదయం అర్చకులు విశేష అభిషేకం చేసి అమ్మవారిని బండవేషంలో అలంకరించారు. ఉదయం నుండి రాత్రి వరకు నిరవధికగా ఆలయంలో భక్తులకు అమ్మవారి దర్శనం చేయించారు. తిరుపతి నగరం గంగమ్మజాతర సందడి నెలకొంది. ఉదయం తిరుపతి కమిషనర్ మౌర్య ఆలయంకు చేరుకుని భక్తులకు సౌకర్యాలు, క్యూలైన్ల నిర్వహణ, ఆలయంలో పరిశుభ్రతపై పరిశీలించారు. ఆలయంకు విచ్చేసిన భక్తులకు ఆలయ ఈఓ జయకుమార్ ప్రశాంతంగా దర్శనంచేసుకునేలా సిబ్బందిని పురమాయించారు. తిరుపతిలో చిన్నపిల్లలు ఈ వేషంలో అందరినీ అలరించారు. కాగా వైసిపి జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్‌రెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి సుగుణమ్మ ఆలయానికి చేరుకుని గంగమ్మకు సారెను తీసుకువచ్చి సమర్పించారు. ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం చేయించారు. కాగా సాయంత్రం కురిసిన వర్షానికి అమ్మవారి ఆలయంలో వర్షపునీరు నిలచిపోయింది. భక్తులు ఇబ్బందులు పడ్డారు.

## -కన్నులు చాలవే...శివపార్వతుల కళ్యాణము చూడ...!



చౌడేపల్లి, మే 8 ప్రభాతవార్త

స్థానిక మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన శివపార్వతుల కళ్యాణోత్సవం భక్తులను అలరించింది. ఆలయంలోని కళ్యాణ మండపంలో వేదపండితులు రాజశేఖర్ దీక్షితులు, మహేష్, కుమార్‌స్వామిల సమక్షంలో ప్రసన్న పార్వతీదేవి మృత్యుంజయేశ్వరుల కళ్యాణం కమనీయంగా జరిగింది. అనంతరం దేవదేవుడు ఏనుగుపై ఊరేగి పూజలందుకొన్నారు. కళ్యాణోత్సవానికి సిహెచ్ బసప్ప కుమారుడు శ్రీధర్, ఏనుగు వాహనానికి మజరా రెడ్లు ఉభయదారులుగా వ్యవహరించారు.

## వర్షంలో ముగిసిన పద్మావతి పరిణయం





తిరుమల,మే 8ప్రభాతవార్తప్రతినిధి:

గురువారం సాయంత్రం ఒక్కసారిగా మారిన వాతావరణం....తిరుమలలో కురిసిన భారీ వర్షంతో నారాయణగిరి ఉద్యానవనాల్లోని పరిణయ మండపంలో పరిణయోత్సవాలు గురువారం సాయంత్రం కన్నులపండువగా పద్మావతి పరిణయం ముగిశాయి. చివరిరోజు గురువారం సాయంత్రం మలయప్పస్వామి గరుడవాహనం అధిరోహించగా, శ్రీదేవిభూదేవి పల్లకీపై మరోవైపు నారాయణగిరి ఉద్యానవనంలోని కల్యాణవేదికపైకి చేరుకున్నారు. ఆలయ అర్చకులు కొలువు,ఎదుర్కోలు, పూల బంతులాట,నూతన వస్త్రాలు ధరింపజేయడం వంటివి అర్చకులు జరిపించడంతో భక్తులు కన్నుల పండువగా వీక్షించి ముగ్ధులయ్యారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు దంపతులు, టిటిడి ఈఓ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఈఓ వెంకయ్యచౌదరి దంపతులు, ఆలయ డిప్యూటీ ఈఓ లోకనాథం, ఆలయ పేష్కార్ రామకృష్ణ, విఎస్ఓలు సదాలక్ష్మి,సురేంద్ర, ఆలయప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు,అర్చకులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో అప్రమత్తం



ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో యాదమరిలోని ఐఓసిఎల్‌లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్న కలెక్టర్, ఎస్పీ

చిత్తూరు టౌన్, మే 8 ప్రభాతవార్త:

దేశ సరిహద్దులో భారత్-పాకిస్థాన్ మధ్య యుద్ధ వాతావరణం నెలకొనడం, భారత్ ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతంగా నిర్వహించి పాకిస్థాన్‌లోని ఉగ్ర కేంద్రాలపై దాడి చేయడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హెచ్చరికల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తం అయ్యింది. ఆపరేషన్ సింధూర్ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల్లో భద్రతా ప్రమాణాలపై దృష్టి సారించడంతో గురువారం యాదమరిలోని ఐఓసిఎల్‌లో భద్రతా ప్రమాణాలపై కలెక్టర్ సుమిత్‌కుమార్ ఎస్పీ మణికంఠ చందోలుతో కలిసి మాక్ డ్రిల్ నిర్వహించి అనంతరం చీఫ్ టెర్మినల్ అరుణ్‌ప్రసాద్‌తో సమావేశమై భద్రతా చర్యలు, ఇన్‌సైడ్ యాక్సిస్ లిమిటేషన్లు, బయటి వ్యక్తుల అనుమతి నియంత్రణ, సిబ్బంది నైపుణ్యాభివృద్ధి, తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఐఓసిఎల్ టెర్మినల్ వద్ద పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలను పర్యవేక్షించాలన్నారు. ఊహించని సంఘటనలు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలపై పూర్తి అప్రమత్తంగా వుండాలని ఆదేశించారు. పైప్‌లైన్ సెక్యూరిటీ, నిర్వహణ, ఇంధనం స్టోరేజ్, ట్యాంకుల వద్ద భద్రత, అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన చర్యలుపై సమీక్షించి ప్రస్తుత పరిస్థితుల్లో ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాహనాల ప్రవేశ, నిర్గమ ద్వారాలను పరిశీలించాలని, కట్టుదిట్టమైన భద్రత వుండాలన్నారు. అలాగే ఐఓసిఎల్‌లో అందుబాటులో వున్న వైద్య సేవలపై సమీక్షించి ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్ అందుబాటులో వుండేలా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే ఐఓసిఎల్ వద్ద నైట్ డ్యూటీలో వున్న సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా వుండేలా చర్యలు చేపట్టాలని, ఇతర ప్రాంతాల నుండి ఇంధనం నింపుకోవడానికి వచ్చే లారీలను పూర్తి స్థాయిలో తనిఖీ చేసే సమయంలో వాహనాల పరిస్థితిని పరిశీలించి లోపలికి పంపాలన్నారు. అనుకోని సంఘటనలు ఎద్దైనా జరిగితే పూర్తి అప్రమత్తంగా వుంటూ జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకోవాలన్నారు.

ఎస్పీ మణికంఠ చందోలు మాట్లాడుతూ మాక్ డ్రిల్ సమయంలో ఐఓసిఎల్‌లో వున్న స్టోరేజ్ పాయింట్ల వద్ద ఉగ్ర దాడులను ఎదుర్కొవడానికి ఎలా స్పందించాలో వివరించారు. ఐఓసిఎల్ వంటి ఇంధన సంస్థలు ఉగ్రదాడులకు ప్రధాన లక్ష్యం మారే అవకాశాలు వుండటంతో భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. భద్రతకు సంబంధించి మానవ వనరుల వివరాలు, వాటి విధులు, అప్రమత్తతా స్థాయిలను ఈ సందర్భంగా ఎస్పీ అధ్యాయనం చేశారు. పారిశ్రామిక సంస్థలు తమంతట అవే భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పోలీసు శాఖ ఎల్లప్పుడు కలిసి పని చేస్తోందన్నారు. ఐఓసిఎల్ టెర్మినల్ చీఫ్ మాట్లాడుతూ చెన్నై నుండి అండర్ గ్రౌండ్ పైప్‌లైన్ ద్వారా ఇంధనం సరఫరా అవుతుందని, 2013 నుండి టెర్మినల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, పూర్తి స్థాయిలో భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని, రాత్రి సమయాల్లో టెర్నినల్ కార్యకలాపాలు వుండవని కలెక్టర్, ఎస్పీలకు వివరించారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో ఐఓసిఎల్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివ, అడిషనల్ ఎస్పీ రాజశేఖర్‌రాజు, తహసిల్దారు పార్థసారధి, ఇతర సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నష్టాల ఊబిలో మిరప రైతులు



విజయపురం, మే 8 ప్రభాతవార్త:

మండలంలో మిరప రైతులు నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారు. మండలంలోని కేవీ పురం, కాళికాపురం, ఎం అగరం, జీఎం పురం ప్రాంతాల్లో మిరపను ఎక్కువగా సాగు చేస్తున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది మిరప సాగు చేస్తే రైతులకు పెట్టుబడి పోను ఎకరాకు రూ.50 వేలు నుంచి ఒక లక్ష వరకు ఆదాయం వచ్చేది. కానీ ఈ ఏడాది పెట్టుబడి కూడా రాలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎకరా మిరప సాగుచేయడానికి రూ.50 వేలు నుంచి 75 వేల వరకు పెట్టుబడి ఖర్చవుతుందని, దిగుబడి ఎకరాకు రూ.75 వేల నుంచి 15 లక్షల వరకు రావాలని, కానీ ఈ ఏడాది గిట్టు బాటు కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేజీ ఎండు మిరప రూ.250 నుంచి 300 రూపాయల వరకు ధర పలుకుతున్నా గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిరప నాటినప్పుడు మంచు తీవ్రత, ప్రస్తుతం ఎండల తీవ్రత వలన దిగుబడి సగానికిపైగా తగ్గిందని వాపోతున్నారు. ఎకరా మిరప సాగు చేస్తే దిగుబడిమూడు నుంచి ఆరు క్వింటాళ్లు రావాలని, కానీ ఈ ఏడాది రెండు క్వింటాళ్లు కూడా దాటలేదని, అప్పు తెచ్చి పంట చేస్తే పెట్టుబడి కూడా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిరప పంటలో దిగుబడి లేకపోవడంతో పశువుల మేతగా వదిలేస్తున్నామని వాపోయారు.

# కుప్పం నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దుతాం

**- ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్**
**యామగానిపల్లిలో ధర్మరాజులస్వామి మహోత్సవాలు ప్రారంభం**

**గుడుపల్లి, మే 8 ప్రభాతవార్త**



కుప్పం నియోజకవర్గాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. గురువారం మండలంలోని యామగానిపల్లి గ్రామంలో వెలసిన శ్రీద్రౌపతి సమేత ధర్మరాజులస్వామి మహాభారత మహోత్సవాలలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుప్పంనియోజకవర్గంలో ప్రతి గ్రామంలోను దేవాలయాలు,మన సాంప్రదాయాలకు అనుగుణంగా ఉత్సవాలు జరుపుకుంటున్నారన్నారు. అదేవిధంగా యామగానిపల్లిలో వెలసిన ధర్మరాజులస్వామి వారి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారన్నారు.యామగానిపల్లి ధర్మరాజుల స్వామి ఆలయ అభివృద్ధికి ముఖ్యమంత్రి 6 కోట్ల రూపాయలు మంజూరు చేశారన్నారు. ఆర్టీసి వైస్ చైర్మన్ పియస్ మునిరత్నం మాట్లాడుతూ నియోజకవర్గంను ఒక టూరీజంహబ్‌గా చేయడానికి కృషి చేస్తామన్నారు.జిల్లాలోనే 2వ అతిపెద్ద ఆలయంగా ఉందన్నారు.మహాభారత ఉత్సవాలు ఘనంగా జరుపుకుంటారని అన్నారు.వన్యకులక్షత్రియ ఆరాధ్య దైవంగా ఇక్కడ శ్రీద్రౌపతి సమేత దర్మరాజుల స్వామి ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం విశేషమన్నారు. కార్యక్రమంలో కడా పిడి వికాస్‌మర్మత్,సమన్వయ కమిటీ కన్వనర్ ఆర్.చంద్రశేఖర్,మాజీ ఎంపిపి జియం.రాజు,మండల అధ్యక్షుడు బాబు నాయుడు,శ్రీనివాసులు,అరుణాచలం,బాలాజీ,అధికారులు ఆర్డీఓ శ్రీనివాసులు,డియస్‌పి పార్థసారథి,సిఐ మల్లేష్‌యాదవ్, ఎంఆర్ఓ శీతారాం,అధికారులు,నేతలు,కార్యకర్తలు భక్తులు పాల్గోన్నారు.

## ఎంపిడిఓ శిరీషకు సన్మానం

**గుడిపాల, మే 9 ప్రభాతవార్త:**

గుడిపాల ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన శిరీషను గురువారం ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిడిఓ ఛాంబర్లలో తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, సీనియర్ నేత తుమ్మల సాంబశివనాయుడు, ఎంపిటిసీ గోళ్ళ హరిప్రసాద్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా వీరు ఎంపిడిఓతో మాట్లాడుతూ మండలంను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని దీనికి తమ సహకారం పూర్తిగా వుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపి, చందురెడ్డి, చల్ల తదితరులు పాల్గొన్నారు.

## న కార్యకర్తలకు అండగా నిలుస్తాం

**న నేతలు, కార్యకర్తలతో మంత్రి లోకేశ్ కీలక భేటి**

**సత్యవేడు, మే 8 ప్రభాతవార్త:**



సత్యవేడు నియోజకవర్గ కేంద్రంలో బుధవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలను సమన్వయ సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా నేరుగా కలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాక ముందు పార్టీ విజయం కోసం కృషి చేసిన కార్యకర్తలను ప్రశంసా పత్రాలను మంత్రి అందజేసి నాయకులు, కార్యకర్తలతో కీలక భేటి నిర్వహించారు. పార్టీకి వెన్నుముఖ లాగా ఉంటూ, పార్టీ జెండాను భుజాన మోస్తున్న కార్యకర్తల సంక్షేమానికే మొదటి ప్రాధాన్యత ఇస్తామని ఆయన తెలిపారు. పలు వినతిపత్రాలతో ఆయన ముందుకు వచ్చిన కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ సత్యవేడుకు ఇద్దరు పరిశీలకులు ఇచ్చాం. నియోజకవర్గ పరిశీలకులుగా చంద్రశేఖర్‌నాయుడు, కో-ఆర్డినేటర్‌గా శ్రీపతిబాబు ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. పార్టీ కార్యక్రమాల్లో ముఖ్య పాత్ర పోషిస్తారు. కార్యకర్తలు మొదటిగా తమసమస్యలను వారికి తెలియజేయాలని, వారు సరైన విదంగా స్పందించకపోతే పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్‌కు తెలపండి అయినా న్యాయం జరగలేదంటే నేరుగా తన వద్దకు రండి అంటూ కార్యకర్తలకు మంత్రి లోకేష్ సూచించారు. కార్యకర్తలు వీరిలో ఎవరి వద్దకు వచ్చి తమ వినతులు తెలిపినా నేరుగా తాను పరిశీలించడం జరుగుతుందన్నారు. త్వరలోనే సత్యవేడు నియోజకవర్గానికి సంబంధించి గ్రామ కమిటీలు, మండల కమిటీలను ప్రణాళికా బద్ధంగా పరిశీలకులు చంద్రశేఖర్‌నాయుడు, కో-ఆర్డినేటర్ శ్రీపతిబాబు నేతృత్వంలో ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నాయకులు, కార్యకర్తలు అందరూ ఐక్యమత్యంగా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని లోకేష్ పిలుపునిచ్చారు.

## రెవెన్యూ ఇన్స్పెక్టర్ దొరస్వామికి డిప్యూటీ తహశీల్దార్‌గా పదోన్నతి

**కల్లూరు, మే 8, ప్రభాతవార్త**



పులిచెర్ల తాసిల్దార్ కార్యాలయం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దొర స్వామికి డిప్యూటీ తాసిల్దార్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ తాసిల్దారుగా పదోన్నతి పొందిన దొర స్వామిని చౌడేపల్లి మండల తాసిల్దార్ కార్యాలయ డిప్యూటీ తాసిల్దార్‌గా నియమించారు. డిప్యూటీ తాసిల్దార్‌గా పదోన్నతి పొందిన దొరస్వామిని పులిచెర్ల మండలం తాసిల్దార్ జయసింహ, డిప్యూటీ తాసిల్దార్ దిలీప్, సర్వేయర్ మార్కండేయులు, రెవిన్యూ సిబ్బంది, వీఆర్వోలు, వీఆర్ఏలు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

## ఎంపిడిఓ శిరీషకు సన్మానం

**గుడిపాల, మే 9 ప్రభాతవార్త:**

గుడిపాల ఎంపిడిఓగా బాధ్యతలు స్వీకరించిన శిరీషను గురువారం ఎంపిడిఓ కార్యాలయంలోని ఎంపిడిఓ ఛాంబర్లలో తెలుగుదేశం మండల ఉపాధ్యక్షులు అనిల్‌కుమార్, సీనియర్ నేత తుమ్మల సాంబశివనాయుడు, ఎంపిటిసీ గోళ్ళ హరిప్రసాద్ తదితరులు సన్మానించారు. ఈ సందర్భంగా వీరు ఎంపిడిఓతో మాట్లాడుతూ మండలంను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడానికి కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని దీనికి తమ సహకారం పూర్తిగా వుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోపి, చందురెడ్డి, చల్ల తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్ధిక అభివృద్ధికి ప్రత్యేక చర్యలు-ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

**పలమనేరు, మే 8, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో మహిళల ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపడుతుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు.పట్టణంలోని వెలుగు కార్యాలయంలో డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లల శిక్షణా కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మహిళలు నైపుణ్య విద్య,స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహనను పెంపొందించుకోవాలని సూచించారు.ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ప్రభుత్వం మహిళలకు స్వయం ఉపాధి కల్పన, సబ్సిడి రుణాల ప్రోత్సహకాలను అందిస్తూ మహిళల అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు.గ్రామీన ప్రాంత మహిళలు ఆర్థికంగా మెరుగు చెందడానికి,జీవనోపాధికి కోసం ఈ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి ఎదేవి,మున్సిపల్ కమీషనర్ రమణారెడ్డి,బాలాజీ కోపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ,నాయకులు నాగరాజురెడ్డి,కుట్టి,గిరిబాబు,ఖాజా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి నాయకుల జయహోలు

**పుంగనూరు మే 8, ప్రభాతవార్త**



ఉగ్రవాదులను ఎగదోస్తున్న పాకిస్తాన్ మీద భారతదేశం ఆపరేషన్ సింధూర్ తో సైనిక దాడులు చేపట్టడంతో ఆనందోత్సవాలు వెల్లివిరిశాయి. ఆపరేషన్ సింధూర్ మీద సంతోషం వ్యక్తం చేస్తూ గురువారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పట్టణంలో కూటమి నాయకులు ర్యాలీలు నిర్వహించారు. జెండాలను పట్టుకుని నృత్యాలు చేస్తూ జయహో భారత్ జయహో భారత్ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నరసింహులు, కృపాకర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్ మాట్లాడారు.

## హుండీ ద్వారా రూ. 63.89లక్షల ఆదాయం

**బోయకొండ(చౌడేపల్లి), మే 8 ప్రభాతవార్త**



శక్తి స్వరూపిణీ బోయకొండ గంగమ్మకు హుండీ ద్వారా రూ. 63,89,617లు ఆదాయంగా సమకూరినట్లు ఇఓ, ఉపకమీషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో 42 రోజులకు గాను నిర్వహించిన లెక్కింపులో నగదుతోపాటు 39.250గ్రాముల బంగారం, 470గ్రాముల వెండి, రణభేరీ అమ్మవారి హుండీద్వారా రూ. 40,463లను భక్తులు కానుకలుగా వేశారన్నారు. మదనపల్లి ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ శశికుమర్ ఆలయ అధికార, అర్చక, మహిళా సేవకులు పాల్గొన్నారు.

## కర్షకులు సాంకేతికతను పెంపొందించుకోవాలి

**చౌడేపల్లి, మే 8 ప్రభాతవార్త**



రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరుచు కోవాలని వ్యవసాయాధికారిణి జ్యోతమ్మ, శిక్షకుడు నవీన్‌లు అన్నారు. మండలంలోని దుర్గసముద్రం రైతు సేవా కేంద్రంలో రైతులకు సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణలిచ్చారు. స్మార్ట్‌ఫోన్‌ల వల్ల కల్గే లాభనష్టాలను వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులనుద్దేశించి అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణలో 30 మంది రైతులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, అందులో ఉన్నవారు 10మంది రైతులకు శిక్షణ ఇచ్చి నట్లైతేటాప్‌త్రీలోముగ్గురు శిక్షక రైతులకు బహుమతులందిస్తారన్నారు. చుట్టుపక్కల రైతులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవకు రిజిస్టర్ చేసుకోండి

**సోమల, మే 8, ప్రభాతవార్త**

ఆ సుఖీభవ పథకానికి భూమి ఉన్న రైతులందరూ రైతు భరోసా కేంద్రాల్లోని అధికారులను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి సుధాకర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన అన్నదాత సుఖీభవలో కేంద్ర వాటాతో కలిపి ఇరవై వేలు ఇస్తుందని ఏవో తెలిపారు. మే నెలలోగా ప్రభుత్వం నిధుల విడుదల చేస్తుందని ఆయన తెలిపారు. రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన పనిలేదని ఆయన తెలిపారు.

## కొత్త రేషన్ కార్డుల మంజూరుకు గ్రీన్ సిగ్నల్

**- జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి**

**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**

కొత్త రేషన్ కార్డుల మంజూరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేషన్ కార్డులకు సంబంధించి గ్రామ, వార్డు సచివాలయాల్లో ఏడు రకాలైన సేవలను అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చిందని ఈ మేరకు రేషన్ కార్డులకు సంబంధించి ఎదైనా సమస్యలు వుంటే వినియోగదారులు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్ళి పరిష్కరించుకోవచ్చుని జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. ఈ సేవల్లో భాగంగా కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవచ్చునని, బియ్యం కార్డులో సభ్యుల మార్పులు, చేర్పులు, బియ్యం కార్డులో సభ్యుల విభజనకు, బియ్యం కార్డులో సభ్యుల తొలగింపుకు, కార్డులను సరెండర్ చేయడం, బియ్యం కార్డుల్లో చిరునామా మార్పు, తప్పుడుగా నమోదు అయిన ఆధార్ సీడింగ్‌ను దిద్దుబాటు చేసుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటికీ ఏ రేషన్ కార్డులోను నమోదు కాని అర్హత కల్గిన పేదవారు, కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవడానికి, ఇప్పటి వరకు కార్డు కల్గిన వారు సైతం ఈ అవకాశంను సద్వినియోగం చేసుకోవచ్చునన్నారు.

# చిత్తూరు డివిజన్

**చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం**

## నాటుసారా నిరోధానికి సహకరించాలి : ఎక్సైజ్ సిఐ

**కుప్పం, మే 8 ప్రభాతవార్త**



కుప్పం నియోజకవర్గంలో నాటుసారా నిరో ధానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎక్సైజ్ సిఐ నాగరాజ కోరారు. నవోదయం 2.0కార్య క్రమంలో భాగంగా గురువారం కుప్పం మండ లం మల్లానూరు, అడవిబూదుగూరు, మోట్లచేను, వాలూరు, గుండ్లమడుగు, బిడి చేన్లు, కొటాలూరు గ్రామాలతో పాటు రామకుప్పం మండలం పిఎంకె తాండాలో పలమనేరు బిఎంపిపి సిఐతో కలసి దాడులు నిర్వహించారు. ఈసందర్భంగా పిఎంకె తాండాలో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు మోహన్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం.. వ్యక్తి అరెస్ట్

**కుప్పం, మే 8 ప్రభాతవార్త**



కుప్పం మండలం గణేష్ పురం క్రాస్ వద్ద అక్రమంగా కర్ణాటక మద్యం ప్యాకెట్లు తరలిస్తున్న వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ నాగరాజ తెలిపారు. కృష్ణాపురం గ్రామానికి చెందిన మురుగన్ అనే వ్యక్తి వద్ద నుంచి ఇరవై కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని అతన్ని అరెస్ట్ చేశామన్నారు. కర్ణాటక, ఆంధ్ర మద్యం అక్రమ విక్రయాలు, బెల్ట్‌షాపుల నిర్వహణ, నాటుసారా తయారీ, విక్రయాలు చేపడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ధర్మకర్తల నియామకానికి దరఖాస్తులు

**కుప్పం, మే 8 ప్రభాతవార్త**

గుడుపల్లె మండల ం గుడివంకలో వెలసిన శ్రీ సుబ్రమణ్యస్వామి ఆలయంకు ధర్మకర్తల నియామకంకు సంబంధించి ఆసక్తి కలిగిన వారు ఇరవై రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ఇఒ కమలాకర్ తెలిపారు. ఆసక్తిగల వారు సహాయ కమీషనరు, దేవదాయ శాఖ, చిత్తూరు వారికి తమ దరఖాస్తులను నోటీసు వెలువడిన ఇరవై రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలకు స్థలం కేటాయింపుకై వినతి

**కుప్పం, మే 8 ప్రభాతవార్త**

మండలంలోని నడిమూరు గ్రామంలో ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల నిర్మాణంకోసం స్థలం కేటాయించాలని కోరుతూ తహశీల్దార్ చిట్టిబాబుకు ఎంఇఒ మహబూబ్ బాషా వినతిపత్రం అందించారు. ప్రస్తుతం నడిమూరు గ్రామంలో ఉన్న పాఠశాల జాతీయ రహదారి 47 విస్తరణలో భాగంగా కోల్పోవాల్సి వస్తుందన్నారు. అందుకు గాను పాఠశాల నూతన భవనాల నిర్మాణంకు కనీసం మూడెకరాల స్థలం కేటాయించాలని ఎంఇఒ కోరారు. దీనిపై తహశీల్దార్ స్పందించి వీఆర్వోకు తగు ఆదేశాలు ఇచ్చారు.

## నేటినుంచి కంగుందిలో శ్రీ కాళికాంబ అమ్మవారి జాతర

**కుప్పంరూరల్, మే 8 ప్రభాతవార్త**

మండలంలోని కంగుంది గ్రామంలో వెలసిన శ్రీ ప్రసన్న కాళికాంబ అమ్మవారి జాతర ఈనెల 9-11తేదీల మధ్య జరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. 9వతేది గ్రామంలోని అన్ని ఆలయాల్లో పూజలు, అభిషేకం, పండరి భజన, అన్నదానం, అమ్మవారి ఆలయం వద్ద పసుపు,కుంకుమ, వస్త్రాల పంపిణీ, గుర్రంపై అమ్మవారి విగ్రహం ఊరేగింపు, రాత్రి గ్రూప్‌డ్యాన్స్ కార్యక్రమం ఉంటుందన్నారు. 10వతేది అమ్మవారి రథోత్సవం, అన న్దానం, అగ్నిగుండం, పచ్చిగెరిగ, వీధి నాటకం, పుష్పపల్లకి, బాణ వేడుకలు, 11న అంబలిపోయుట, దీపారాధన, అమ్మవారికి పొంగళ్ల సమర్పణ, ఊంజల్ సేవతో ఉత్సవాలు ముగుస్తాయన్నారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

## మాజీ సిఎం జగన్‌ను కలిసిన జ్ఞానజగదీష్

**చిత్తూరురూరల్, మే 8 ప్రభాతవార్త:**



మాజీ సిఎం వైఎస్ జగన్మోహనొడ్డిని తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మొదలియార్ విభాగం అధ్యక్షుడు జ్ఞానజగదీష్ రాజంపేట ఎంపి మిథున్‌రెడ్డితో కలసి గురువారం మర్యాదపూర్వకంగా కలసి దుశ్శాలువతో సత్కరించారు. గతంలో ఓసి సామాజిక వర్గంలో వున్న మొదలియార్లను వైఎస్ఆర్ హయాంలో బిసిలుగా మార్చారనీ, దీంతో లక్షల మంది విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సాధించారని తెలిపారు. అలాగే త్వరలో చిత్తూరుజిల్లాలో 25వేల మందితో కలసి బిసి సభ ఏర్పాటు చేయడం గురించి ఆయన చర్చించారు. మొదలియార్లు జీవితాంతం రుణపడి వుంటారని, ఎప్పటికీ జగన్‌తోనే కలసి నడుస్తారని జ్ఞానజగదీష్ పేర్కొన్నారు.

## జాతరలో రాజకీయ జాప్యం సరికాదు

**-వైకాపా పట్టణ కన్వీనర్ హేమంత్‌కుమార్‌రెడ్డి**

**పలమనేరు, మే 8 ప్రభాతవార్త:**

పలమనేరు గంగజాతరలో టిడిపి నాయకుల రాజకీయ జాప్యం సరికాదని వైకాపా పట్టణ కన్వీనర్ హేమంత్‌కుమార్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ ...2010 నుండి రెడ్డి సామాజిక వర్గం సభ్యులు,యోగివేమారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ సంయుక్తంగా అమ్మవారికి జాతర సందర్బంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలతో పాటు ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించటం ఆనవాయితీగా ఉందన్నారు.అయితే ఎన్నడూ లేని రీతిలో శుక్రవారం రెడ్డి సంఘం నిర్వహించే ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలకు వైకాపా,యోగివేమారెడ్డి ట్రస్టు సభ్యులకు అనుమతిలేదని అలా ఆలయం వద్దకు వస్తే కేసులు నమోదు చేస్తామని పోలీసు శాఖ అధికారుల నుండి టిడిపి నాయకులు హెచ్చరికలు జారీచేపించడం సరికాదన్నారు.ఆలయం వద్ద రాజకీయాలు తాము ఇప్పటి వరకు చేయలేదని టిడిపి నాయకులు కొత్త అధ్యాయానికి తెరదీయడం సరికాదన్నారు.అమ్మవారికి సేవచేయడం భక్తులకు అన్నప్రసాదం అందించటంలోను రాజకీయ వివక్ష చూపటం ఏమిటని ప్రశ్నించారు.వారి చర్యలను ఖండిస్తూ గంగజాతరను రెడ్డిసంఘం తరుపున జరగనున్న పూజా కార్యక్రమాన్ని బహిష్కరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు చెంగారెడ్డి,రెడ్డెప్పరెడ్డి,ప్రసాద్ రెడ్డి,గోవిందరెడ్డి, కొండారెడ్డి తదితరులు పాలొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌పై అప్రమత్తం

**- చిత్తూరు రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్**

**చిత్తూరు రూరల్, మే 8 ప్రభాతవార్త:**



దేశ సరిహద్దులో పొరుగుదేశం పాకిస్థాన్‌పై భారత్ సైన్యం ఆపరేషన్ సింధూర్ నిర్వహించడంపై పోలీసు శాఖ అప్రమత్తం అయ్యింది. ఒకవేళ ఉగ్ర దాడి జరిగితే సత్వరం తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తపై గురువారం పోలీసు, అగ్నిమాపకశాఖ అధికారులు చిత్తూరు రైల్వే స్టేషన్‌లో మాక్ డ్రిల్ నిర్వహించి రైల్వే ప్రయాణీకులను అప్రమత్తం చేశారు. ఉగ్ర దాడులు జరిగే సమయంలో సమీపంలో వుండే పౌరులు తమను తాము ఏ విధంగా స్వీయ రక్షణ పొందాలి! ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలి! రక్షణ దళాలు ఉగ్రవాదులను ఎలా ఎదుర్కోవాలి! అనే అంశాలపై పోలీసులు మాక్ డ్రిల్ నిర్వహించారు. ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు పోలీసు, రెవెన్యూ, అగ్నిమాపక, హెల్త్, రైల్వే, జీఆర్‌సి, ఐసిడిఎస్, ఇతర శాఖల సమన్వయంతో రైల్వే స్టేషన్‌లో మాల్ డ్రిల్ నిర్వహించి ప్రయాణీకులు, స్థానిక ప్రజలను అవగాహన కల్పించారు. రైల్వే స్టేషన్, ఇతర బహిరంగ ప్రదేశాల్లో ఉగ్రదాడులు జరిగే సమయంలో, అత్యవసర, ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు పౌరులు వెంటనే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సైరన్లు మోగినపుడు తక్షణం ఏం చేయాలి! రక్షణ కోసం ఎలాంటి చర్యలు తీసుకోవాలి! అనే విషయాలపై స్పెషల్ పార్టీ పోలీసులు, బాంబ్ స్క్వాడ్, ఫైర్, హెల్త్ సిబ్బంది వెంటనే చేపట్టే చర్యలను మాక్ డ్రిల్ ద్వాదా చూపించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ ఎఎస్పీ శివానంద కిషోర్, చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, ఏఆర్ డిఎస్పీ చిన్నికృష్ణ, వన్‌టౌన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మహేశ్వర్, టుటౌన్ ఇన్స్‌పెక్టర్ నెట్టికంఠయ్య, ఆర్‌పిఎఫ్ సిఐ కుమార్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కరుణాకర్, మున్సిపల్, ఎలక్ట్రికల్, వైద్య, అంబులెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 టన్నుల రేషన్ సీజ్

**చిత్తూరు టౌన్, మే 8 ప్రభాతవార్త:**

యాదమరి మండలం పుల్లయ్యగారిపల్లి గ్రామంలో గురువారం తహసిల్దారు పార్థసారధి అక్రమంగా నిల్వ వుంచి 10 టన్నుల రేషన్ బియ్యంను సీజ్ చేశారు. పుల్లయ్యగారిపల్లి గ్రామంలో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేసి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని తహసిల్దారు పార్థసారిధికి సమాచారం అందింది. ఈ మేరకు తహసిల్దారు పార్థసారధి తనకు వచ్చిన సమాచారంపై విచారించడానికి సిబ్బందిని తీసుకెళ్ళారు. ఈ క్రమంలో పుల్లయ్యగారిపల్లి గ్రామంలో అక్రమ రేషన్ బియ్యం నిల్వ వున్న గోడౌన్‌ను తహసిల్దారు గుర్తించారు. గ్రామంకు చెందిన పురుషోత్తంనాయుడు అనే వ్యక్తికి చెందిన ఓ ఖాళీ గోడౌన్‌లో జొన్నల వ్యాపారం చేస్తామని చెప్పి నెలకు 3 వేల అద్దెకు ఇవ్వాల్సిందిగా కోరారన్నారు. పలమనేరుకు చెందిన చెంగల్‌రాయుడు, యాదమరి గ్రామంకు చెందిన అబ్దుల్ సలాం, రోషన్, ప్రదీప్‌లు, కర్నాటకు చెందిన వ్యక్తులు ఖాళీ గోడౌన్‌లో జొన్నల వ్యాపారం చేయకుండా అక్రమంగా రేషన్ బియ్యంను తీసుకువచ్చి నిల్వ చేసి అక్కడి నుండి రాత్రి సమయాల్లో తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలకు తరలించేవారన్నారు. ఈ మేరకు ఈ తతంగం చాలా రోజులుగా రాత్రి సమయాల్లో జరుగుతుండటంతో గ్రామంలోని కొంతమంది వ్యక్తులను అనుమానం వచ్చి ఈ సమాచారంను తహసిల్దారు పార్థసారధికి తెలిపారు. తహసిల్దారు పార్థసారధి అక్కడికి వెళ్ళి గోడౌన్‌లో నిల్వకు వున్న 10,800 కేజీల బియ్యంతో పాటు ఒక క్వాలీస్ వాహనంను సీజ్ చేశారు. ఈ మేరకు పట్టుబడిన నలుగురు నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తహసిల్దారు పార్థసారధి పేర్కొన్నారు.

## ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షకు 608 మంది హాజరు

**తిరుపతి కలెక్టరేట్, మే 8 ప్రభాతవార్త :**

తిరుపతి జిల్లాలో గురువారం నిర్వహించిన ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ రాత పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగాయని ఈ పరీక్షలకు మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 608 (66.74 శాతం) మంది అభ్యర్థులు హాజరయ్యారని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 911 మంది అభ్యర్థులకు గాను 608 మంది హాజరయ్యారని, 303 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలను కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. వేసవి తీవ్రతను తట్టుకునేందుకు అభ్యర్థులకు ఎప్పటికప్పుడు చల్లనీ పానీయాలు, ఓఆర్ఎస్‌ను తీసుకోవాలని, అలాగే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సూచించారు.

### శ్రీవారి భక్తులకు, జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కోసం...

## సైనికుల్లా పనిచేయాలి

**- నూతన డీపీటీవో కె.వెంకటరావు**

**తిరుపతి, మే 8 ప్రభాతవార్త :**



తిరుమల శ్రీవారి భక్తులు, తిరుపతి జిల్లా ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందిస్తూ అధికారి నుంచి సిబ్బంది వరకు సైనికుల్లా పనిచేయాలని తిరుపతి జిల్లా ప్రజా రవాణాధికారి (డీపీటీవో) కె. వెంకటరావు పిలుపునిచ్చారు. గతంలో ప్రకాశం జిల్లాకు ప్రజా రవాణాధికారిగా బాధ్యతలు నిర్వహించిన కె. వెంకటరావు గురువారం తిరుపతి జిల్లాకు బదిలీపై వచ్చి తిరుపతి జిల్లా ప్రజా రవాణాధికారి (డీపీటీవో)గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మొట్టమొదట తిరుమల డిపోను సందర్శించారు. తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు మరింత సౌకర్యమైన ప్రయాణాన్ని అందించడం కోసం సిబ్బందికి విలువైన సూచనలు ఇచ్చారు. అనంతరం స్థానిక జిల్లా కార్యాలయంలో పర్సనల్ ఆఫీసు సిబ్బంది, అక్కౌంట్స్ సిబ్బంది, మెకానికల్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, ఇతర కార్యాలయాల సిబ్బందిని కలిశారు. ఈ సందర్భంగా కె. వెంకటరావును అధికార, అనధికార, సిబ్బంది సాదరంగా స్వాగతం పలికి శాలువ, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఆయన అన్ని విభాగాల కార్యాలయ సిబ్బందికి సంస్థ అభివృద్ధికి కృషి చేస్తూ, మెరుగైన ప్రయాణ సౌకర్యాన్ని ప్రయాణికులకు కలిగించాలని తగు సూచనలు సలహాలను అందజేశారు.

## దివ్యాంగ అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచిత డిఎస్సీశిక్షణ

**చిత్తూరు, మే 8 ప్రభాతవార్త:**

దివ్యాంగ అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో ఉచితంగా డిఎస్సీ శిక్షణ అందించనున్నట్లు, ఇందుకు సంబంధించి అభ్యర్థులు ఈ నెల 11వ తేదీలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఎడి ఎవై శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. కనీసం 40 శాతం అంగవైకల్యం వున్న అంధులు, బధిరులు, మరియు శారీరక వికలాంగులు డిఎస్సీ ఆన్‌లైన్ కోచింగ్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.

## ఉత్తమ అవార్డు గ్రహీత

**సత్యవేడు, మే 8 ప్రభాతవార్త:**



సత్యవేడు మండలంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం సత్యవేడు వచ్చిన ఐటీ, విద్యశాఖ మంత్రి నారా లోకేష్ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. కార్యకర్తలతో జరిగిన సమన్వయ సమావేశంలో తెలుగుదేశం పార్టీ సత్యవేడు నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తల జాబితాలో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాల్లో, ఉత్తమ కార్యకర్తగా అవార్డును తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉత్తమ కార్యకర్త అవార్డులను పొందిన వెంకటేశ్వరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నారా లోకేష్ చేతుల మీదుగా ఈ అవార్డులను తీసుకోవడం నాకు చాలా సంతోషంగా ఉందని యూనిట్ ఇన్‌చార్జి వెంకటేశ్వరులు పేర్కొన్నారు.

## సదాశివేశ్వర స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

**పుత్తూరు రూరల్, మే 8 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం కల్యాణోత్సవం నిర్వహించారు. ఈ కల్యాణోత్సవానికి నగరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, కుటుంబ సమేతంగా స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. వారికి ఆలయ ఈవో, అర్చకులు, ఉత్సవ కమిటీసభ్యులు పూర్ణకుంభంతోఘనంగా స్వాగతం పలికి, సత్కరించారు. ఎమ్మెల్యే కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వదించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వ వాహనంపై శ్రీ సదాశివేశ్వరుడు కామాక్షిదేవి

**పుత్తూరు రూరల్, మే 8 ప్రభాతవార్త:**



పుత్తూరు పట్టణంలోని శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవ సందర్భంగా స్వామి, అమ్మవార్లు అశ్వ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం ఆలయంలో స్వామి, అమ్మవార్లకు విశేష అలంకరణలు చేశారు. అలాగే పల్లకి సేవ కార్యక్రమం నిర్వహించారు. రాత్రి మంగళ వాయిద్యాల నడుమ ప్రత్యేక పుష్పాలతో అలంకరించి అశ్వ వాహనంపై అమ్మవారిని పురవీధుల్లో ఊరేగించారు. భక్తులు కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## ఎమ్మెల్యే హామీతో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసిన ట్రాన్స్‌కో అధికారులు

**విజయపురం, మే 8 ప్రభాతవార్త:**



ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ హామీతో మండలంలోని జగన్నాథపురంలో గురువారం ట్రాన్స్‌కో అధికారులు యుద్ధ ప్రాతిపదికన ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ లేక పంటలు ఎండిపోతున్నదని మాజీ ఎంపీటీసీ చంద్రశేఖర్‌రాజు ఎమ్మెల్యేకు ఫిర్యాదు చేయడంతో సమస్య పరిష్కరించాలని ట్రాన్స్‌కో అధికారులను ఆదేశించడంతో కొత్తగా లైన్లు లాగి విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరించారు. గ్రామస్తులు అధికారులకు, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఈఈ కిషోర్‌కుమార్, డీఈఈ వెంకటముని, చంద్రబాబు, ఏఈఈ సదాశివం, సర్పంచ్ రాణినారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ని కలసిన సీనియర్ నేత దొరబాబునాయుడు

**కేవీబీ పురం, మే 8 ప్రభాతవార్త:**



రాష్ట్ర మంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కేవీబీ పురం మండల తిమ్మ సముద్రం తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, సర్పంచ్ దొరబాబునాయుడు గురువారం జరిగిన కార్యకర్తల సమావేశంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కేవీబీ పురం మండలంలోని కొన్ని సమస్యలను పరిష్కరించాలని, అలాగే గత ప్రభుత్వంలో టీడీపీ నాయకులపై, కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులను గుర్తించి నామినేటెడ్ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. రాష్ట్ర మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి పార్టీకి సంబంధించి కమిటీ సర్వే చేస్తుందని, పార్టీ కోసం కష్టపడిన వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అన్ని సమస్యలు పరిష్కరిస్తామని దొరబాబునాయుడుకి మంత్రి భరోసా ఇచ్చారు.

## ఘనంగా రుయా ఆస్పత్రిలో తలసేమియా దినోత్సవం

**తిరుపతి హెల్త్, మే 8 ప్రభాతవార్త :**



తిరుపతి రుయా ఆస్పత్రిలో గురువారం ఘనంగా తలసేమియా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా రుయా ఆస్పత్రి పీడియాట్రిక్స్ విభాగం డీఈఐసీలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఎంహెచ్‌వో డాక్టర్ బాలకృష్ణ నాయక్ హాజరై మాట్లాడుతూ తలసేమియా అంటే హిమోగ్లోబిన్ ఉత్పత్తిలో లోపం వలన వచ్చే వారసత్వ రుగ్మత అని అన్నారు. ఎర్ర రక్తకణాలలో ఆక్సిజనును తీసుకెళ్లడానికి సహాయ పడే ఒక ప్రొటీన్ తక్కువగా ఉండడం అని తెలిపారు. రక్తహీనత అలసట, శరీర రంగు పాలిపోవడం, ఎదుగుదల ఆలస్యం వంటి లక్షణాలు ఉంటాయని, రక్తం ఎక్కించడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించవచ్చునన్నారు. పీడియాట్రిక్స్ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ మనోహర్ మాట్లాడుతూ ఎముకుల మజ్జ ఆపరేషన్‌కు 63 మంది రోగులు రిజిస్టర్ చేసుకోవడం జరిగిందని, ఇందులో 11 మందికి ఆపరేషన్ చేశామని, మరో ఇద్దరు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీసీడీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ రెడ్డి ప్రసాద్, డాక్టర్ తిరుపతిరెడ్డి, డాక్టర్ ప్రదీప్, ల్యాబ్ టెక్నిషియన్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు

– జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్

***చిత్తూరు రూరల్ , మే 8 ప్రభాతవార్త:*** మే 12 నుండి 20వ తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియేట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు పక్కా ఏర్పాట్లు చేపట్టి పూర్తి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఇంటర్మీడియేట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం డిఆర్‌ఓ కె.మోహన్‌కుమార్ కలెక్టరేట్‌లోని డిఆర్‌ఓ సమావేశభవనంలో ఇంటర్మీడియేట్ విద్య, రెవెన్యూ, పోలీసు, పోస్టల్, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్ శాఖ, తదితర శాఖల అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ మాట్లాడుతూ జిల్లాలో మే 12వ తేదీ నుండి జరుగనున్న ఇంటర్మీడియేట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు డిఇఓ, రెవెన్యూ, పోలీసు, ఎపిఎస్‌ఆర్టీసీ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఇంటర్మీడియేట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు 35 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఈ పరీక్షా కేంద్రాల వద్ద పరీక్షలు జరిగే సమయంలో జెరాక్స్ సెంటర్లను మూసి వేయాలని ఆదేశించారు. పోలీసు వారి సమన్వయంతో ఇద్దరు డిప్యూటీ తహసిల్దార్లను ఫ్లైయింగ్ స్క్వాడ్‌లుగా నియమించి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాలకు విద్యార్థులు సకాలంలో చేరుకోవడానికి ఉదయం 6 గంటల నుండి రవాణా సౌకర్యం కల్పించాలని ఎపిఎస్‌ఆర్‌టిసి అధికారులను డిఆర్‌ఓ ఆదేశించారు. అలాగే పరీక్షా కేంద్రాల ఆవరణలో అత్యవసర సేవల కోసం ఎఎన్‌ఎంలను నియమించాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను, పరీక్షలు జరిగే సమయంలో విద్యుత్ అంతరాయం కలుగకుండా పక్కాగా చూసుకోవాలని ట్రాన్స్‌కో అధికారులను డిఆర్‌ఓ ఆదేశించారు. ఇంటర్మీడియేట్ మొదటి ఏడాది పరీక్షలు ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతుందని, ద్వితీయ ఇంటర్మీడియేట్ పరీక్ష మధ్యాహ్నం 2.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు జరుగుతుందన్నారు. ఇంటర్మీడియేట్ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా 15,377 మంది విద్యార్థులు హాజరు కానున్నారని, జిల్లాలోని 35 పరీక్షా కేంద్రాల్లో 170 కళాశాలకు సంబంధించి జనరల్ మొదటి సంవత్సరం విద్యార్థులు 10,236, రెండవ సంవత్సరం విద్యార్థులు 3,724, మొదటి ఏడాది ఒకేషనల్ విద్యార్థులు 810, సెకండ్ ఇయర్ ఒకేషనల్ విద్యార్థులు 607 మంది వున్నారన్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఐఓ శ్రీనివాసులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## కావమ్మ మారయ్య ఆలయ కుంభాభిషేకం

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి పట్టణంలోని బహాదూరుపేటలో నూతనంగా నిర్మించిన కావమ్మ, మారయ్య విగ్రహప్రతిష్ట, కుంబాభిషేకం గురువారం శాస్త్రోక్తంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. మూడు రోజుల నుంచి పూజలు, హోమాలు భక్తుల భాగస్వామ్యంతో నిర్వహించారు. గురువారం కుంబాభిషేకం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా టిటిడి మాజీ ధర్మకర్తల మండలి చైర్మెన్ మాజీ తిరుపతి ఎంఎల్ఏ భూమన కరుణాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. వారికి ఆలయ కమిటి ఘన స్వాగతం పలికారు. ఈ ప్రాంతాల్లో ఎలాంటి దేవాలయాలు లేకపోయినప్పటికి ఈ ప్రాంతం వారు ఎంతో చొరవ చూపి ఆధ్యాత్మిక చింతన వైపు అడుగులేస్తూ ఆలయాన్ని నిర్మించుకోవటం వారిలోని భక్తి మార్గానికి నిదర్శనం అని అతిథులు ప్రసంసించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు అతిథులకు వేష వస్త్రాలను అందించారు. ఈకార్యక్రమాలకు అతిథులతో పాటు వైకాపా నాయకులు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, ఉమ్మడి చిత్తూరుజిల్లాల వైకాపా ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు పాలమంగళం శివ, శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్, మైనారిటి సెల్ నియోజకవర్గ ఇన్‌చార్జి పఠాన్ ఫరీద్‌ఖాన్, కామి వెంకటేశ్వర్లు, వేలూరు రమేష్, మునికుమార్ అస్లం, జులేషా, గౌస్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త**



శ్రీకాళహస్తిలోని బజారువీధిలో గురువారం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అంజూరు ప్రతిభా దేవి ప్రధమ వర్ధంతిసందర్భంగా ఆమె భర్త బాలిశెట్టి చెంచయ్య సారధ్యంలో అన్నదానం ఏర్పాటు చేసారు. ముఖ్యఅతిధిగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు. ముందుగా ఆమెచిత్రపటానికి పూజలు జరిపారు. నివాళులర్పించి అన్నదానం జరిపారు. ఈ కార్యక్రమాల్లో అంజూరు వెంకటేష్‌బాబు, పోలసాని స్వర్ణమూర్తి, షణ్ముగం, శ్రీవారి సురేష్, కంఠా ఉదయ్‌కుమార్, అంజూరు భాను ప్రకాష్, వినీత్ సాయి, యశ్వంత్, యనమల మునికృష్ణయ్య, పసుపులేటి సిద్ధార్థ, పోలి శ్రీధర్, దర్వాజ చేతన్ కృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## శివయ్యసేవలో హైకోర్టు జడ్జి

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త**



దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన వాయులింగేశ్వరుని సేవలో గురువారం రాష్ట్రహైకోర్టు జడ్జి వై.లక్ష్మణరావు కుటుంబసభ్యులతో స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దక్షిణ గోపురం వద్ద వేదపండితులతో ఎఇఓ సతీష్‌మాలిక్ స్వాగతం పలికారు. ఆలయంలో వెలసిన స్వామి అమ్మవార్ల అంతరాలయ దర్శనం చేసుకున్న వారికి మృత్యుంజయస్వామి ఆలయం వద్ద వేదపండితులతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు, స్వామి అమ్మవార్ల చిత్రపటాలను అందించారు. స్వాగతం పలికిన వారిలో ఎఇఓ సతీష్‌మాలిక్, 12వ అదనపు డిస్ట్రిక్ జడ్జి శ్రీనివాస్‌నాయక్ వారి సిబ్బంది ఉన్నారు, ఏర్పాట్లను ఆలయ ఇన్సెపెక్టర్ సుదర్శనం నాయుడు, హరియాదవ్‌లు పర్యవేక్షించారు.

## మండుటెండలో లోకేష్ రాక కోసం నిరీక్షణ

**శ్రీకాళహస్తి, మే 8 ప్రభాతవార్త**



రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ రెండు రోజుల సత్యవేడు పర్యటన ముగించుకొని తిరుగు పయనంలో శ్రీకాళహస్తికి సమీపంలోని బైపాస్ వద్ద ఆయన రాక కోసం ఆయన్ను చూడటానికి కార్యకర్తలు మండుటెండలను సైతం లెక్క చేయక నిరీక్షించారు. ఓ వైపు భానుడు తమ ప్రతాపాన్ని చూపుతున్నా చెమటలు కక్కుకుంటూ తమ అభిమాన నాయకుని కోసం దేశం వర్గాలు నిరీక్షించాయి. గురువారం నారాలోకేష్ శ్రీసిటిలో ఎల్‌జి ఎలక్ట్రానిక్స్ పరిశ్రమకు భూమి పూజలు జరిపిన తరువాత తిరుగుపయనమయ్యారు. దారిలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను చూపించాలని భావించారు. కానీ సమయాభావంతో బైపాస్‌రోడ్డు వద్ద వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేసారు ఆయన రాక కోసం ఇక్కడ భారీ ఎత్తున కటౌట్లు, ఫ్లేక్సీలను ఏర్పాటు చేసారు. ఏర్పాట్లను పార్టీకి చెందిన విజయ కుమార్‌నాయుడు, చెంచయ్యనాయుడు, రావిళ్ళ మునిరాజానాయుడు, బత్తిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, దశర దాచ్చారి, గురువారెడ్డి, మీడియా ప్రతినిధి దుర్గాప్రసాద్, తాటిపర్తి ఈశ్వర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, షాకిర్ అలి కార్యకర్తలు నిరీక్షించారు.

***గజమాలతో సన్మానం:***

నారాలోకేష్ తిరుగుపయనంలో శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి సారధ్యంలో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్బంగా క్రేన్‌తో భారీ గజమాలను సమర్పించారు. అయితే లోకేష్ షేక్ హ్యాండ్ కోసం మండుటెండల్లో పరితపించారు. లోకేష్ కారుమీదకు ఎక్కి అభివాదం చేసారు. దాంతో కార్యకర్తలు లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలి, సుధీర్‌రెడ్డి నాయకత్వం వర్ధిలిల్లాలంటూ నినాదాలు చేసారు. అక్కడకు చేరుకున్న బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షురాలు బి.రేణుకమ్మలను లోకేష్ చిరునవ్వుతో పలకరించారు.

## పరశురామేశ్వరుని హుండీ లెక్కింపు

**శ్రీకాళహస్తిరూరల్, మే 8 ప్రభాతవార్త**



ఏర్పేడు మండలంలోని చారిత్రక ప్రసిద్ది చెందిన పరశురామేశ్వరాలయంలో భక్తులు సమర్పించిన హుండీల కాను కలను గురువారం లెక్కించారు. 42రోజులలో భక్తులు సమర్పించిన కానుకలు రూ.రెండులక్షల ఇరవై ఎనిమిదివేల ఐదువందల ఆరవై రూపాయలు అందించారు. ఈ లెక్కింపును తిరుపతి తనిఖీ అదికారి పనిర ఆజసేన, దేవాదాయశాఖ, ఏర్పేడు ఎఎస్ఐల సమక్షంలో ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి లెక్కింపును నిర్వహించారు. గతంలో హుండీల్లో పైసా వచ్చేది కాదు. కానీ ఇటీవల ఇక్కడ హుండీ ఏర్పాటు చేయటంతో భక్తులు, అతిధులు సమర్పిస్తున్నారు. ఈ లెక్కింపుల్లో మాజీ చైర్మెన్ బత్తల గిరినాయుడు పాల్గొన్నారు.

## శ్రీవారి భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించండి..

అర్బన్ సీఐ జయచంద్ర

**రేణిగుంట మే 8 ప్రభాతవార్త**



శ్రీవారి భక్తుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని రేణిగుంట అర్బన్ సీఐ జయచంద్ర అన్నారు. రేణిగుంట పట్టణంలోని ఆటో, టాక్సీ సుమో స్టాండ్లను తిరుపతి ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో గురువారం అర్బన్ సీఐ జయచంద్ర ఆకస్మికంగా సందర్శించారు. ఆటోలను, ఇతర వాహనాలను ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు. రోడ్డు పక్కన ఎక్కడంటే అక్కడ ఆటోలోని ఆపి ప్రయాణికులను ఎక్కించడం దింపటం చేయకూడదన్నారు. రైళ్లు వచ్చి ప్రయాణికులు రద్దీగా ఉన్న సమయంలో ఆటో డ్రైవర్లు గొడవ పడుతూ ప్రయాణికులను భయభ్రాంతులను చేయకూడదన్నారు. ఎవరికి ఇష్టం వచ్చిన వాహనాల్లో ప్రయాణికులకు ఎక్కే స్వేచ్ఛను కల్పించాలన్నారు. రేణిగుంట వచ్చే ప్రయాణికులు దాదాపుగా శ్రీవారి భక్తులు అయి ఉంటారని, డ్రైవర్లు చేసే హడావిడి వల్ల వారి ఆధ్యాత్మికతకు, మనోభావాలకు భంగం వాటిల్లుతుందన్నారు. మహిళా ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదని హెచ్చరించారు. రాత్రి సమయాల్లో తిరుపతికి వెళ్లే ప్రయాణికుల వద్ద అధిక రేట్లు వసూలు చేయకూడదన్నారు. తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలని, వాహనాలకు రికార్డులు కలిగి ఉండాలని, డ్రైవింగ్ లైసెన్సులు ఉండాలన్నారు. శాంతిభద్రతల విషయంలో పోలీసులతో సహకరించి ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే దేశ రక్షణలో భాగంగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

## త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం

**భాకరపేట, మే 8, ప్రభాతవార్త:**



త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక దుత్తలూరు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గురువారం చిన్నగొట్టిగల్లు మండలంలోని భాకరాపేట, చెట్టేవారిపాలెం, తవ్వాండ్లపల్లి గ్రామాల్లోత్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులవారు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంధాలను ప్రచారం చేశారుత్రైత సిద్ధాంత భగవద్గీత జ్ఞానం ద్వారా సమాజంలో ఉన్న కులమతాలను రూపుమాపడానికి, ప్రజల మధ్యలో ఉన్న అసమానతలను తొలగించడానికి, సర్వ మతాలకు దేవుడు ఒక్కడేనని ప్రజలలో దైవ భక్తిని పెంపొందించడానికి దోహదం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతప్రబోధ సేవాసమితి దుత్తలూరు అధ్యక్షుడు ప్రసాద్, సి హెచ్ నాగరాజు, జి పెంచల రత్నం, బండ్ల కృష్ణా రెడ్డి, శివ, ఎం నాగమ్మ, డి రమణారెడ్డి, కె వెంకట సుబ్బమ్మ, పి పూర్ణిమ, జి.మల్లీశ్వరి, వెంకట లక్ష్మి, వెంకటమ్మలు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## రేణిగుంట ఐటీ ఎలక్ట్రానిక్ హబ్లో భారీ అగ్నిప్రమాదం....

మంటలను ఆర్పిన 5 ఫైర్ ఇంజన్లు...
సాయంత్రం వరకు అదుపులోకి రాని మంటలు..
. కాలుష్యంతో నిండిపోయిన పరిసరాలు.



***రేణిగుంట మే 8 ప్రభాతవార్త*** రేణిగుంట (తిరుపతి) ఐటీ ఎలక్ట్రానిక్ హబ్లో డిక్సన్ లిమిటెడ్ కంపెనీ సమీపంలోని ఒక పొలం నందు గోడౌన్‌గా చెప్పబడే స్క్రాప్ నిల్వ ఉంచిన స్థలంలో బుధవారం అగ్నిప్రమాదం సంభవించి ఉవ్వెత్తున మంటలు భారీ ఎత్తున పొగలు వ్యాపించడంతో స్థానికంగా ఉన్న గ్రామస్తులు భయాందోళనలకు గురయ్యారు. అందిన సమాచారం మేరకు కొన్ని కంపెనీలకు చెందిన స్క్రాప్ లను సంబంధిత కాంట్రాక్టర్ తిరుపతికి చెందిన ఓ రైతు స్థలంలో స్టాక్ ఉంచారు. అయితే ఇవి ఎందుకు పనికిరాని స్క్రాప్ అంటూ చెబుతున్నారు. స్థానికులు అక్కడ దొరికిన వస్తువులను పరిశీలించగా అవి ఉపయోగపడే వస్తువులుగా కనిపించాయి. అవి ఉపయోగపడే వస్తువులా లేక స్క్రాబా అనేది సంబంధిత కంపెనీ యాజమాన్యం గుర్తించాల్సిన ఆవశ్యకత ఉంది. బుధవారం ఉదయం ఉన్నట్టుండి స్థాపించిన ప్రాంతంలో సన్నని పొగలు వ్యాపించి మంటలు ఉవ్వెత్తున ఎగిసిపడ్డాయి. అక్కడ ఉన్న సామగ్రి ఆహుతైంది. మంటల వల్ల పొలాల్లోని ఎండిపోయిన గడ్డి చుట్టుపక్కల ఉన్న చెట్లు అగ్ని ప్రమాదం బారిన పడ్డాయి. ఆ ప్రాంతమంతా దట్టని నల్లని పొగలు అలముకున్నాయి. సాయంత్రం వరకు మంటలు అదుపులోకి రాలేదు. తిరుపతి నుండి రెండు ఫైర్ ఇంజన్లు, శ్రీకాళహస్తి నుండి మరో ఫైర్ ఇంజన్, రేణిగుంట విమానాశ్రయకు చెందిన ఇంకో ఫైర్ ఇంజన్, డెక్సన్ కంపెనీకి చెందిన వేరొక ఫైర్ ఇంజన్ మంటలను అదుపు చేశాయి. పొగలు వ్యాపించడం ఆగలేదు. అయితే అగ్నిమాపక సిబ్బంది మంటలు ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందకుండా కట్టడి చేయగలిగారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఆ ప్రాంతంలో స్క్రాప్ నిల్వ ఉంచారని అంటున్నారు. ఇక్కడ స్క్రాప్ నిలువ ఉంచడానికి అనుమతులు ఉన్నాయా లేదా అనేది అధికారుల దర్యాప్తులో తేలాల్సి ఉంది. ప్రమాదంపై జిల్లా అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాచారం అందిన వెంటనే హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నామన్నారు. త్వరలో అన్ని కంపెనీలు తిరిగి అగ్నిప్రమాదాలు జరగకుండా అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇది ఇలా ఉండగా సదరు స్థలం తిరుపతికి చెందిన ఓ ప్రముఖ వ్యక్తిదిగా చెబుతున్నారు.

## సిపిఎం జాతీయ కార్యదర్శి ఘన స్వాగతం..

**. రేణిగుంట మే 8 ప్రభాతవార్త**



సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి ఎంఎ బేబీకి రేణిగుంట విమానాశ్రయంలో గురువారం ఘన స్వాగతం లభించింది. న్యూఢిల్లీ నుండి విమానంలో రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న ఆయనకు విమానాశ్రయంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు రమాదేవి, సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మూలం రమేష్, సిపిఎం జిల్లా కార్యదర్శి నాగరాజు, సిపిఎం జిల్లా నాయకుడు కందారపు మురళి, సుబ్రహ్మణ్యం, ప్రసాద్ రావు, రేణిగుంట మండల నాయకులు హరినాథ్, ఈశ్వరి తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన రోడ్డు మార్గంలో తిరుపతి బయలుదేరి వెళ్లారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు.

**రేణిగుంట మే 8 ప్రభాతవార్త**



శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని రూరల్ సీఐ మంజునాథరెడ్డి హెచ్చరించారు. రేణిగుంట సీఐగా ఆయన బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ప్రభాతవార్త ప్రతినిధితో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, రేణిగుంట డిఎస్పి శ్రీనివాసరావు సూచనలతో విధులు నిర్వహిస్తామన్నారు. పోలీస్ స్టేషన్లు ప్రజలకు దేవాలయాలతో సమానమని అన్నారు. ప్రజలు ఎలాంటి భయం లేకుండా పోలీస్ స్టేషన్లకు వచ్చి ఫిర్యాదు నిర్భయంగా చేయవచ్చన్నారు. శాంతిభద్రతలు కాపాడడమే పోలీసుల ప్రధాన విధి నిర్వహణ అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామాల్లో తమ సిబ్బందితో కలిసి పల్లెనిద్రలో పాల్గొని ప్రజలకు చట్టాలు, మానవ హక్కుల పై అవగాహన కల్పిస్తామన్నారు. విధి నిర్వహణలో రాజీ పడనన్నారు. చట్టాలను ఉల్లంఘించినా, ట్రాఫిక్కు అంతరాయం కలిగించినా, శాంతిభద్రతలకు విఘాతం కల్పించినా, ఉపేక్షింపమన్నారు. ప్రతి ఒక్కరు మహిళలు, చిన్నపిల్లల పట్ల మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనలను ఉల్లంఘించి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.

## మతసామరస్యానికి ప్రతీక ఉరుసు మహోత్సవం..

**రేణిగుంట మే 8 ప్రభాతవార్త**



రేణిగుంట పట్టణంలోని మిరియాల బాబా దర్గా నందు హజరత్ మహబూబ్ సుభాని సుల్తానుల్ అవులియా దస్తగిరి బాబా 66వ ఉరుసు, హజరత్ హయత్ ఆలీషా ఖాదిరి 16వ చందన మహోత్సవానికి ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయి. మే నెల 9 తేదీ శుక్రవారం నుండి 11 తేదీ ఆదివారం వరకు ఉరుసు మహోత్సవం జరుగుతుందని గౌసియా ఆశ్రమం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జుబేర్ హయత్ ఖాదరి తెలిపారు. ఉరుసు మహోత్సవానికి జిల్లా నుండే కాక ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారు. మూడు రోజులు పాటు దర్గాలో విశేష ప్రార్థనలు, గంధం సమర్పణలు, జెండాలు ప్రతిష్టించడం, దుర్గా పై దుప్పట్లు పరచడం జరుగుతాయి. మతసామరస్యానికి ప్రతీకగా ప్రతి ఏటా దస్తగిరి స్వామి శిష్యుడైన దివంగత పూల దాము రెడ్డి ఇంటి నుండి గంధం ఊరేగింపుగా దర్గా చేరుకుంటుంది. ఇది గత కొన్ని దశాబ్దాలుగా వస్తున్న ఆనవాయితీ. శుక్రవారం గంధ మహోత్సవ కార్యక్రమం జరుగుతుంది. శనివారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, ఫకీరులతో పురవీధుల్లో దైవ సంబంధిత కీర్తనలతో, గంధ మహోత్సవం జరుగుతుంది. సాయంత్రం చిన్నపిల్లలతో మతసామరస్యంపై వినూత్న ప్రదర్శనలను నిర్వహిస్తారు. అదేరోజు మధ్యాహ్నం యునాని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తారు. రాత్రి ఆహ్వానితులకు ప్రసాద వితరణ, అన్న సహపంక్తి భోజనాల అనంతరం మహారాష్ట్ర ముంబై కి చెందిన ఇమ్రాన్ సాబ్రి, గోవాకు చెందిన చాంద్ అఫిత్ ఖవ్వాలి కళాకారులతో పోటాపోటీగా ఖవ్వాలి జరుగుతుంది. ఆదివారం నిరుపేదలకు అన్నసంతర్పణ చేస్తారు.

## 12న కపిలేశ్వర ఆలయంలో పత్రపుష్పయాగం

**తిరుపతి, మే 8ప్రభాతవార్త:**



తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 12వతేదీ సోమవారం పత్రపుష్ప యాగం నిర్వహిస్తున్నారు. లోకక్షేమం కాంక్షిస్తూ ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారులు, భక్తుల కారణంగా ఏవైనా లోపాలు జరిగిఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహించడంపరిపాటి. ఇందుకు 11వతేదీ ఆదివారం సాయంత్రం అంకురార్పణజరుగుతుంది. 12వతేదీ ఉదయం 7.30గంటల నుండి 9.30గంటల మధ్య కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవారి ఉత్సవర్లకు నవకలశ స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరకురసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంతో అభిషేకం చేస్తారు. ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పత్రపుష్పయాగ మహోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. ఇందులో అనేక రకాల సువాసనల సహజజాతి పుష్పాలు ,విదేశీ పుష్పాలు వినియోగిస్తారు.

## కీలక విభాగాల్లో వీసీ ఆకస్మిక తనిఖీలు.

**తిరుపతి విద్య, మే 8 ప్రభాతవార్త**



ఎస్వీయూ పరిపాలనా భవనంలో పరీక్షల విభాగం, అభివృద్ధి, ఫైనాన్షియల్ డిపార్ట్మెంట్, ఈడీపీ సెల్ తో సహా పలు కీలక విభాగాలను వీసీ అప్పారావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు, ఉద్యోగుల విధి నిర్వహణ ప్రక్రియను వ్యక్తిగతంగా సమీక్షించారు. అనంతరం ఆయన ఉద్యోగులతో మాట్లాడుతూ కార్యాలయంలో క్రమశిక్షణ, జవాబుదారీతనంతో విధులు నిర్వహించాలని సూచించారు. ఉద్యోగికి వర్క్ ఈ వర్షిప్‌అని వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ప్రతిష్టను నిలబెట్టడానికి ఉద్యోగులు నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలని ఆయన కోరారు. సమిష్టి కృషి, అంకితభావం ద్వారా వర్సిటీ ప్రగతి సాధిస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

## నారాలోకేష్‌ను కలసిన నాగమల్లి

**శ్రీకాళహస్తి, మే 8ప్రభాతవార్త**



శ్రీకాళహస్తి మాజీ కౌన్సిలర్ ప్రస్తుతం పార్టీ తరఫున మీడియా ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న నాగమల్లి దుర్గా ప్రసాద్ గురువారం ఉన్నత విద్యాశాఖ మంత్రి నారాలోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలసినారు. ఈ సందర్బంగా నారాలోకేష్ పార్టీ అభివృద్ధికి సంబంధించి దిశ దేశ నిర్దేశం చేసారు.

## కన్నులపండువగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం



సూళ్లూరుపేట, మే 8 ప్రభాతవార్త : సూళ్లూరుపేటలోని జిఎన్‌టి రోడ్డులో కొలువై ఉన్న శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠంలో నిర్వహి స్తున్న 332వ ఆరాధన మహోత్సవాల్లో భాగంగా గురువారం శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మల కల్యాణ మహోత్స వాన్ని కన్నులపండువగా నిర్వహిస్తు న్నారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేకంగా అలంకారాలు చేసి వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య శాస్త్రోక్తంగా కల్యాణ వేడుక జరిపించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు చిట్టేటి పెరుమాళ్, చిట్టేటి రామదాసు, చిట్టేటి విజయకుమార్ దంపతులు కల్యాణ మహోత్సవాన్ని దగ్గరుండి జరిపించారు. అనంతరం విశ్వబ్రాహ్మణ సంఘం వారిచే అన్నప్రసాదాల వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో మాధవాచారి, మెస్ రమణయ్య, వి.రమేష్, బట్టా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

## పేద మహిళకు ఆర్థిక సాయం



చిల్లకూరు, మే 8 ప్రభాతవార్త: మండలం చేడిమాల గ్రామంలో గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్న పండ్లూరు అచ్చమ్మ అనే పేద మహిళ ఆపరేషన్ కోసం రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీనివాసులు నాయుడు దాతృత్వంతో 50 వేల రూపాయలను ట్రస్ట్ చైర్మన్ రాజనేని పిచ్చయ్య నాయుడు, కార్యదర్శి రామయ్య నాయుడు చేతుల మీదుగా అచ్చమ్మ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాజునేని రామనాయుడు, వెంకటేశ్వర నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో పోలేరమ్మ హుండి లెక్కింపు



నాయుడుపేట, మే 8 ప్రభాతవార్త : నాయుడుపేట గ్రామదేవత పోలేరమ్మ జాతర ముగియడంతో దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో గురువారం హుండిలో నగదును లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయశాఖ ఈఓ రవికృష్ణ, జాతరకమిటి అధ్యక్షుడు నానభాల సుబ్బారావు, కమిటి సభ్యులు ఆధ్వర్యంలో పోలేరమ్మ హుండిలో నగదును లెక్కించారు. ఈసందర్బంగా ఈఓ రవికృష్ణ మాట్లడుతూ పోలేరమ్మ జాతర హుండీ ఆదాయం నాలుగు లక్షల ఇరవై మూడువేల పదిహేడు రూపాయలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ నగదును జాతరలో ఖర్చులకు ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ఆయన వెంట జాతర కమిటి సభ్యులు,దేవాధాయశాఖ అధికారులు, గ్రామపెద్దలు తదితరులు ఉన్నారు.

## న్యాయమైన కోర్కెలు పరిష్కరించండి

సూళ్లూరుపేట, మే 8 ప్రభాతవార్త: కమిటీలతో కాలయాపన చేయకుండా సచివాలయ ఎనర్జీ ఎంప్లాయిస్ న్యాయమైన కోర్కెలను తక్షణమే పరిష్కరిం చాలని సచివాలయ ఎనర్జీ ఎప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కైలాసం అశోక్‌రాజ్ ప్రభుత్వానికి గురువారం విజ్ఞప్తి చేశారు. గడచిన ఐదేళ్లుగా మెడికల్, కన్వీయన్స్ అలవెన్స్‌లు ఇప్పటివరకు చెల్లించలేదని, వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. బదిలీల విషయంలో డిస్కం తరహాలో ఆన్‌లైన్ విధానంలో పారదర్శకంగా జరపాలని కోరారు. నూతన సర్వీస్ రూల్స్‌ను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. కేవలం విద్యుత్ శాఖకు సంబంధించిన వాటికి మాత్రమే నూతన సర్వీస్ రూల్స్ వర్తింపచేయాలని చూడటం మంచిది కాదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన నల్లపరెడ్డి

కోట, మే 8 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సమక్షంలో రాష్ట్ర వైసీపీ మాజీ కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి టిడిపిలో చేరారు. అయితే నాలుగు నెలల క్రితమే గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో లాంఛనంగా టిడిపిలోకి వినోద్‌కుమార్‌రెడ్డిని ఆహ్వానించారు. ఈ నేపథ్యంలో కొంత ఆలస్యం జరిగింది. ఈ క్రమంలో మంత్రి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఆ మేరకు గురువారం ఉదయం నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి నివాసం అభిమానులతో సందడిగా మారింది.

## నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి వర్ధంతి

వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త: రాజకీయ దురంధరుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి 11వ వర్ధంతి సందర్భంగా వెంకటగిరిలోని స్థానిక నేదురుమల్లి నివాసంలో ఉదయం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కార్యక్రమం ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైసిపి జిల్లా మాజీ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ తెలిపారు. నేదురుమల్లి అభిమానులు, వైఎస్ఆర్సిపి నాయకులు , కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## నారా లోకేష్‌ను కలిసిన వేనాటి సతీష్‌రెడ్డి



సూళ్లూరుపేట, మే 8 ప్రభాతవార్త: తిరుపతి పార్లమెంటరి తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్‌రెడ్డి గురువారం మంత్రి నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వేనాటి సతీష్‌రెడ్డిని లోకేష్ ఆప్యాయ ంగా పలకరించి పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సతీష్‌రెడ్డికి సూచించారు.

## ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు



కోట, మే 8 ప్రభాతవార్త : మండలం కొత్తపట్నం పంచాయతీలోని పెదగోవిందు పల్లిపాలెంలో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రకృతి వైపరీత్యాల ప్రతిష్టంభన ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరు సబ్ కలెక్టర్ రాఘవేంద్ర మీనా మాట్లాడుతూ తుపాను లు, వరదలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవిం చినప్పుడు ముందస్తు జాగ్రత్తలు ఏ విధంగా తీసుకోవాలి, స్వీయ రక్షణ ఎలా పొందాలి, ఇతరులను ఎలా రక్షించాలి, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే అగ్నిమాపకశాఖ అధికారి హరీష్ గ్యాస్ ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు తీరం వెంబడి కనపడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో డిఎస్పీ గీతాకుమారి, తహశీల్దార్ కె.జయజయరావు, సిఐ హుస్సేన్‌బాషా, ఎస్ఐ పవన్‌కుమార్, ఎంపిడిఓ దిలీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా నుండి మృతి చెందిన వారి పేర్లు తొలగింపు

### - రాజకీయ పార్టీల సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్



చిత్తూరు రూరల్, మే 8 ప్రభాతవార్త: పారదర్శక ఓటర్ల జాబితా రూపకల్పనలో భాగంగా ఓటర్ల జాబితా నుండి మృతి చెందిన వారి పేర్లను తొలగిం చడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొ న్నారు. కలెక్టరేట్‌లోని సమావేశ భవనంలో గురువారం కలెక్టర్ సుమిత్‌కుమార్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ సుమిత్‌కుమార్ మాట్లాడుతూ ఓటర్ల జాబితాను పారదర్శకంగా సిద్ధం చేయడానికి బిఎల్ఓలు క్షేత్ర స్థాయిలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో సమన్వయం చేసుకుని ముందుకు వెళ్ళేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో ఎన్‌సిడి 3.0 సర్వే చేయడం జరుగుతన్నదని, ఈ సర్వే ద్వారా ప్రతి కుటుంబంలోని వారి వివరాలను సేకరించడం జరుగుతున్నదని, మృతి చెందిన వారి వివరాలు సైతం వైద్య ఆరోగ్యశాఖ అధికారుల వద్ద వుంటాయని, వారిని ఎలక్షన్ సెల్ అధికారులు సమన్వయం చేసుకుని ప్రతి నియోజకవర్గంలో సచివాలయాల వారీగా మృతి చెందిన వారి పేర్లను ఓటర్ల జాబితా నుండి తొలగించే ప్రక్రియను ప్రారంభించాలన్నారు. అలాగే ఫారం-6 కింద 3,595 దరఖాస్తులు అందగా 2,297 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. అలాగే ఫారం-7 కింద 3,034 దరఖాస్తులు అందగా వాటిలో 1,889 దరఖాస్తులు, ఫారం-8 కింద 5,304 దరఖాస్తులు అందగా 4,177 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందన్నారు. పోలింగ్ స్టేషన్లను ప్రజలకు అందుబాటులో వుండేలా ఏర్పాటు చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి వెంకిటీల సురేంద్రకుమార్ కోరారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో అట్లూరి శ్రీనివాసులు(బిజెపి), పరదేశి(కాంగ్రెస్), ఉదయ్‌కుమార్(వైకాపా), బాలసుబ్రమణ్యం (ఆమ్ అద్మీ పార్టీ), యశ్వంత్(జనసేన), భాస్కర్(బిఎస్‌పి), ఎలక్షన్‌సెల్ సూపరిటెండెంట్ వాసుదేవన్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## గంగ జాతరకు పక్కా ఏర్పాట్లు

### - కో-ఆర్డినేటషన్ కమిటీ సమావేశంలో పోలీసులు

చిత్తూరు టౌన్, మే 8 ప్రభాతవార్త: చిత్తూరు గంగ జాతర నిర్వహణ ఏర్పాట్లను పక్కాగా చేపట్టి జాతరను విజయవంతంగా ముగించాలని పోలీసు శాఖ అధికారులు గంగ జాతర నిర్వాహకులతో స్పష్టం చేశారు. గంగజాతర నిర్వహణ ఏర్పాట్లపై తీసుకోవాల్సిన చర్యలపై పోలీసు శాఖ అధికారులు జాతర నిర్వహణ కమిటీలతో గురువారం పోలీస్ గెస్ట్‌హౌస్‌లోని కాన్ఫరెన్స్ హాలులో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చిత్తూరు నగర పరిధిలోని 11 ప్రాంతాల్లోని గంగ జాతర కమిటీ సభ్యులు, రెవెన్యూ, ఫైర్, ఎక్సైజ్, హెల్ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ సమావేశంలో ఆపరేషన్స్ ఎఎస్పీ ఎస్ఆర్ రాజశేఖర్‌రాజు మాట్లాడుతూ జాతరకు వేలాది భక్తులు వస్తారని, వారందరు జాతరను ఆస్వాదించాలంటే ప్రతి శాఖ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు అవసరమైన మౌళిక సదుపాయాలు ముందుగానే సిద్ధం చేయాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలన్నారు. జాతర ప్రాంతాల్లో మద్యం అమ్మకాలు పూర్తిగా నిషేధించాలని, ఎక్సైజ్‌శాఖ బలంగా పర్యవేక్షించాలన్నారు. చిత్తూరు డిఎస్పీ సాయినాథ్, నగర ఇన్స్‌పెక్టర్లు మహేశ్వర్, నెట్టికంఠయ్యలు, తాలుకా ఎస్ఐ మల్లికార్జున, మహిళా స్టేషన్ ఎస్ఐ నాగసౌజన్య, క్సైజ్ సూపరిటెండెంట్ శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్ కరుణాకర్, అర్టీసీ డిపో మేనేజర్లు, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరలో భాగంగా వివిధ వేషధారణలో గురువారం చిన్నారులు, వారి తల్లిదండ్రులు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. -ప్రభాతవార్త, తిరుపతి

## పోలేరమ్మకు పూజలు నిర్వహించిన తెలంగాణ హైకోర్టు జడ్జి



వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త: వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ అమ్మవారి గుడిలో తెలంగాణ హైకోర్టు జడ్జి సుధా, భర్త శ్రీకాంత్ పూజలు నిర్వహించారు. అమ్మవారి గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం మర్యాదలతో హైకోర్టు జడ్జికి స్వాగతం పలికారు. అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## త్వరగా బూతు కన్వీనర్ల నియామకం చేపట్టాలి



బాలాయపల్లి, మే 8 ప్రభాతవార్త : మండల, గ్రామ, బూతు కన్వీనర్ల నియా మకం చేపట్టాలని తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు రాయి మస్తాన్ నాయుడు తెలిపారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల గ్రామ స్థాయి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీలను త్వరగా నియమించాలని తెలిపారు. కడపలో మహానాడు జరుగు తుందని ఈ లోపల కమిటీలను పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో క్లస్టర్ ఇంచార్జ్ రాయి సత్యం నాయుడు, జడపల్లి కోటేశ్వర రావు, కాలగందా వెంకటాద్రి, దాసరి కోటేశ్వరరావు, కొర్రపాటి రామచంద్ర నాయుడు, కూని శ్రీహరి, తాళ్లూరు ప్రసాద్ నాయుడు, శివ, సీసీ నాయుడు పాల్గొన్నారు.

## సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి:ఎంపీడీవో



వాకాడు, మే 8 ప్రభాతవార్త: మైనార్టీ కార్పొరేషన్ ద్వారా మైనార్టీలు, ముస్లిమ్స్, క్రిస్టియన్స్, బౌద్ధిస్ట్, జైనులు ఇతర మైనార్టీ వర్గాలు సబ్సిడీ రుణాలు కు ఈనెల 25వ తేదీ లోపల దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో సి. శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలోని ఆయన స్థానిక విలేకరులకు ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండలంలోని ఆయా పంచాయతీ సచివాలయం ద్వారా, లేదా ఆన్లైన్ ద్వారా ఈనెల 25వ తేదీ లోపల మైనార్టీ కార్పొరేషన్ సబ్సిడీ రుణాలుకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ముస్లిమ్స్‌కు ఒక లక్ష నుండి 8 లక్షలు వరకు యూనిట్‌కు మంజూరు చేస్తారు, 50 సబ్సిడీ ఉంటుందన్నారు. మిగతా మైనార్టీ వర్గాలకు ఒక లక్ష నుండి 5 లక్షల వరకు మంజూరు చేస్తారు. వీరికి కూడా 50 సబ్సిడీ ఉంటుందన్నారు. మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## మేనకూరులో అనధికారిక మద్యం షాపు!

నాయుడుపేట, మే 8 ప్రభాతవార్త : మండలంలోని మేనకూరులో గతకొంత కాలం నుండి అనధికారిక మద్యం షాపును నిర్వహిస్తున్నా సంబంధిత ఎక్సైజ్, పోలీసులు పట్టించుకోవడంలేదని ఆ గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో బెల్టుషాపులు నిర్మూలించాలన్న దృడ సంకల్పంతో పనిచేస్తుంటే మండలంలో ఎక్సైజ్,పోలీసులు పర్యవేక్షణ లోపం నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఆశయాలకు తూట్లుపడుతున్నాయి. మండలంలోని మేనకూరు పారిశ్రామికవాడలో కొంతమంది అక్రమార్కులు అవకాశంగా తీసుకొని నిబంధనలకు విరుద్దంగా అనధికారిక మద్యం షాపులు ఏరా ్పటుచేసి మందుబాబుల నుండి అధిక మొత్తంలో వసూళ్ళు చేస్తున్నారు. ఆషాపు వద్ద తరచు గొడవలకు దిగుతున్న పోలీసులు పట్టించుకోవడంలేదన్నారు. చలివేంద్ర, మేనకూరులో ప్రతి కూల్‌డ్రింగ్స్ షాపులో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడుతున్నారు. మరికొన్ని గ్రామాల్లో పాఠశాలలు, దేవాలయాలు,చర్చిలు, పక్కనే బెల్టు షాపులు నిర్వహిస్తున్న అధికారులు అటువైపు కన్నెతి చూడటంలేదన్నారు. మేనకూరులో నిర్వహిస్తున్న అనధికార మద్యం షాపులను నిర్మూలించే విధంగా చర్యలు తీసుకోవాలని మహిళలు

## కమిషనర్, సీఐ హామీతో ధర్నా విరమణ



వెంకటగిరి, మే 8 ప్రభాతవార్త: ఏపీ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేపట్టడం జరిగింది. గత 17 రోజుల సమ్మె ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలని, చెత్త వాహ నాల డ్రైవర్లకు 36 ప్రకారం 24500 ఇవ్వాలని, కార్మికులపై కక్ష సాధింపు చర్యలు ఆపాలని నినాదాలు చేశారు. వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, వెంకటగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏవి రమణ ఇద్దరూ మున్సిపల్ కార్యాలయం ముట్టడిలో ఉన్న మున్సిపల్ కార్మికుల దగ్గరికి వచ్చి సమస్యలపై చర్చించి స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. చెత్త వాహనాల డ్రైవర్లకు జీవో నెంబర్ 36 ప్రకారం 24500 అమలు చేయు విషయం గురించి రెండు నెలల లోపల సమస్య పరిష్కారం చేస్తామని కమిషనర్ స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగింది. డైలీ ఇమేజెస్ పద్ధతిన కరోనా సమయము నుండి పనిచేస్తున్నటువంటి పారిశుధ్య కార్మికులను ఆదేశాల మేరకు త్వరలో ఆఫ్కాస్‌లోకి ఎక్కించడం జరుగుతుందని తెలిపారు. రామారావు కక్ష సాధింపు చర్యలపై చట్టం తన పని తను చేసుకు పోతుందని తప్పకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ పెడరేషన్ సిఐటియు. తిరుపతి జిల్లా అధ్యక్షులు వడ్డిపల్లి. చెంగయ్య మాట్లాడుతు నాలుగవ రోజు ఆందోళన లో బాగంగా మున్సిపల్ కార్యాలయం ముట్టడి చేపట్టడం జరిగిందని అన్నారు. మున్సిపల్ కార్మికులు స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్య లన్నిటిని రెండు నెలల లోపల పరిష్కారం చేస్థామని స్పష్టమైన హామి ఇచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఉపాధ్యక్షులు యంవి రమణ, యునియన్ జాయింట్ సెక్రటరి పెంచలయ్య, అధ్యక్షులు సుబ్బయ్య, కార్యదర్శి ప్రసాద్, సుబ్రహ్మణ్యం, రాజయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వాహనం ఢీ... ఒకరు మృతి



వాకాడు, మే 8 ప్రభాతవార్త గుర్తు తెలియని వాహనం ఢీకొని అక్కడికక్కడే ఒకరు మృతి చెందారు. కుటుంబీకుల వివరాలు మేరకు వాకాడు మండలం కల్లూరు కొత్తపాలెం గ్రామానికి చెందిన బట్ట రమణయ్య అనే వ్యక్తి గురువారం రోడ్డులోని నడుచుకుంటూ వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీ కొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన బట్ట రమణయ్యకు భార్య, కుమారుడు ఉన్నారు, ఆ కుటుంబం కన్నీరు మున్నీరయింది. వాకాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎండల్లో వాన హాయ్...తిరుమలలో మోస్తరు వర్షం



తిరుమల,మే 8ప్రభాతవార్త ప్రతినిధి: వేసవిలో మండే ఎండలకు భక్తులు అల్లాడి పోతున్నారు. దీంతో గత రెండు రోజులుగా పూర్తిగా వాతావరణం మారింది. గురువారం సాయంత్రం ఒక్కసారిగా మేఘావృతమై తిరుమలలోమోస్తరగూ వర్షం కురుస్తోంది. గత రెండురోజులుగా వాతావరణంలో మార్పుతో చల్లటిగాలులు వీయడంతో సాయంత్రం చిరుజల్లులతో మొదలైన వర్షం అర్ధగంటపాటు మోస్తరుగాకురిసింది. తొలుత వాన చిరుజల్లులతో మొదలైంది. ఈ వర్షానికి భక్తులు ఎక్కడికక్కడే ఆగిపోయారు. తిరుమలలో కురిసిన వర్షంతో కాస్త వేడి చల్లబడింది. ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వానలో తడుస్తూనే గదులకు చేరుకున్నారు. ఈ వానకు భక్తులు ఆనందంగా పరవశించారు.

## పారిశ్రామిక పెట్టుబడులతోనే రాష్ట్రాభివృద్ధి

### -పరిశ్రమల ఏర్పాటుకు పలమనేరు అనుకూల ప్రాంతం -ఎమ్మెల్యే అమరనాథరెడ్డి





పలమనేరు,మే 8 ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధికి కీలకం పరిశ్రమల ఏర్పాటు అని పరిశ్రమల పెట్టు బడులతో రాష్ట్రం మెరుగైన అభివృద్ధి సాధిస్తుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. పలమనేరు పట్టణంలోని నాగమంగళం వద్ద ఎ.పి.ఐ.ఐ.సి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేయన్ను ఇండస్ట్రీయల్ పార్కు భూమి పూజను గురువారం ఆయన చేపట్టారు. ఆయన మాట్లాడు తూ పలమనేరు పరిశ్రమల ఏర్పాటుకు అనువైన ప్రాంతమని నేను మంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు చొరవతో పలమనేరు నియోజకవర్గంలోని నాలుగురోడ్ల వద్ద పరిశ్రమల ఏర్పాటు చేపట్టామని,చిన్న పాటి పరిశ్రమల ఏర్పాటుకు పలమనేరు పట్టణంలోని నాగమంగళం, గంగవరంలోని భూములను లబ్ధిదారులకు కేటాయించి అభివృద్ధికి కృషి చేపట్టామన్నారు. అప్పటి పునాది నేడు వేలాది ప్రజలకు ఉపాధి,నూతన వ్యాపారాలకు పునాదిగా మారిందన్నారు.ఇదే క్రమంలో నేడు మండలంలోని నాగమంగళం వద్ద రూ.15.27 కోట్లతో ప్లాటెడ్ ప్యాక్టరీ కాంప్లెక్స్ ఎంఎస్ఎం ఈ పార్క్‌కు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు.ప్రతి ఇంట్లో పారిశ్రామికవేత్తలను తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సబ్సీడీలను ఇచ్చి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తుందన్నారు. మూడు రాష్ట్రాల కూడలిలో వున్న ప్రాంతానికి అన్ని విధాల రోడ్డు సౌకర్యంతో పాటు పోర్టు సౌకర్యం మరియు ఎయిర్పోర్ట్ సౌకర్యం వున్నందున పలమనేరు పరిశ్రమల స్థాపన కు చాలా అనుకూలమని వివరించారు. భవిష్యత్ లో పలమనేరు ప్రాంతం మంచి ఇండస్ట్రియల్ క్యారిడార్‌గా కాబోతుందని కాబట్టి ప్రభుత్వం అంది స్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పలమనేరు ఆర్‌డిఓ భవాని, తహశీల్దార్ ఇన్బనాథన్,ఎపిఐఐసి జోనల్ మేనేజర్ సుబ్బారావు,డిఐసి జనరల్ మేనేజరు సూరిబాబు, డిప్యూటి జోనల్ మేనేజర్ భార్గవి,అసిస్టెంట్ మేనేజర్ ఇస్మాయిల్,ప్రాజెక్టు ఇంజనీర్ ప్రవీణ్,పలమనేరు బాలాజీ సూపర్‌బజార్ అధ్యక్షులు ఆర్‌వి బాలాజీ,టిడిపి మండలాల అధ్యక్షులు కిషోర్‌గౌడ,ఆర్‌బిసి కుట్టి,సోమశేఖర్‌గౌడ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల ధ్వజారోహణం



శ్రీకాళహస్తిరూరల్,మే 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా శ్రీకాళహస్తి మండలం ఊరందూరు గ్రామంలో వెలసిన శ్రీదేవి,భూదేవి సమేత చెన్న కేశవ స్వామి ఆలయంలో గురువారం కన్నుల పండువగా భక్తిశ్రద్ధలతో స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు. గ్రామాల్లో అనుబంధ ఆలయాల ఉత్సవాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయం తరఫున నిర్వహిస్తున్న వైష్ణవ ఆలయం ఊరందూరులోని చెన్నకేశవ స్వామి ఆలయం. ఈ ఆలయాన్ని బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యుడుగా ఉన్నపుడు మహర్థశ కల్పించారు. శిధిలావస్థకు చేరుకున్న ఆలయానికి కొత్త సొబగులు కల్పించారు. జీర్ణోద్ధారణ గావించారు. గురువారం ఆలయంలో శాస్త్రోక్తంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించి ధ్వజారోహణం నిర్వహించారు.పూజలకు ముందు స్వామి వారి విగ్రహాన్ని కన్నులు మిరుమిట్లు కొల్పొనట్లు అలంకరించారు.ఆంజనేయ స్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ సూపరింటెండెంట్ రవి,ఎఇఓ హేమామాలిని, ఆలయ ఉద్యోగి దుర్గా ప్రసాద్,దామోదరం, సారె తీసురాగా ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తిలు వేద మంత్రాలను పఠిస్తుండగా సారెను తీసుకొని స్వామి గర్భగుడిలో సమర్పించారు. గ్రామానికి చెందిన రామిరెడ్డి,ప్రదీప్ ఆలయ సంప్రదాయం మేరకు ధ్వజారోహణం కార్యక్రమాలను నిర్వహించారు.

**శాస్త్రోక్తంగా ధ్వజారోహణం:**

శ్రీదేవి,భూదేవి సమేత చెన్నకేశవ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్బంగా గురువారం శాస్త్రోక్తంగా ధ్వజారోహణం నిర్వహించారు. వేదపండి తులు స్థానిక ఆలయ ఆచార్యులు సంప్రదాయాలను వివరిస్తూ వేద మంత్రాలను పఠిస్తుండగా ఆలయ పౌరోహితులు ధ్వజారోహణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలు చుట్టుపక్కల గ్రామాలకు సంబరంగా మారింది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు, గ్రామస్తులు హాజరయ్యారు.



గురువారం శ్రీసిటీలో ఎల్‌జి భారీ పరిశ్రమకు పూజలు చేసి ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్, శ్రీసిటీ చైర్మన్ శ్రీనిరాజు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఎల్‌జి కంపెనీ ఉన్నతాధికారులు. - ప్రభాతవార్త, సత్యవేడు

## భక్తి శ్రద్ధలతో ఆంజనేయ స్వామి ఆలయ కుంబాభిషేకం



శ్రీకాళహస్తి,మే 8 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి దిగువ సన్నిధివీధిలో నూతనంగా నిర్మించిన సంకట హర అభయ ఆంజనేయస్వామి ఆలయ కుంబాభిషేకం భక్తి శ్రద్ధలతో కుంబాభిషేకం నిర్వహించారు.బ్రాహ్మణ సేవా సమాజం సారధ్యంలో నూతనంగా సంకటహర అభయ ఆంజనేయస్వామి ఆలయాన్ని నిర్మించారు. ఈ ఆలయ కుంబాభిషేకం గురువారం బ్రాహ్మణ సేవా సమాజం అధ్యక్షులు సింగరాజు ప్రకాశం శాస్త్రి పర్యవేక్షణలో హనుమాన్ సేవా సమితి అధ్యక్షులు దర్భా తులసీరామ్ మిత్రబృందం సారధ్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కొత్తగా అభయ ఆంజనేయ స్వామి విగ్రహాన్ని తయారు చేయించారు. శాస్త్రోక్తంగా వారం రోజులుగా ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. పూర్ణాహుతి కార్యక్రమాలను నిర్వహించారు. నూతనంగా తయారు చేయించిన ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట గావించారు.శ్రీకాళహస్తిలో అభయ ఆంజనేయ స్వామి ఆలయం కుంబాభిషేకం సందర్బంగా ప్రజలు, నాయకుల సందడి చోటు చేసుకుంది. ఉదయం నుంచి పట్టణానికి చెందిన పలువురు నాయకులు హాజరయ్యారు. గురువారం ఉదయం నుంచి ఆలయం వద్ద వైకాపా నాయకులు హాజరై పూజలు జరిపారు. మాజీ టిటిడి చైర్మెన్, భూమన కరుణాకర్‌రెడ్డి, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వైకాపా నాయకులు శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి మాజీ చైర్మెన్ వయ్యాల కృష్ణారెడ్డి, ఉమ్మడి చిత్తూరుజిల్లాల వైకాపా ప్రధానకార్యదర్శి ఉన్నం వాసుదేవనాయుడు పాలమంగళం శివ, శ్రీవారి సురేష్, మాజీ కౌన్సిలర్ కంఠా ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. వారికి ఆలయ మర్యాదలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందించారు.